AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం

www.aakshitha.com
People's voice
# అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY




epaper.aakshitha.com
akshithanews akshithatelugudaily

గురువారం 13, మార్చి 2025 | సంపుటి : 15 సంచిక : 144 | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00 | Nalgonda, Ranga Reddy, Hyderabad, Khammam, Warangal, Mahabub Nagar, Karim Nagar, Amaravathi, Uttarandhra | చీఫ్ ఎడిటర్ : యం.దాస్

## విద్యారంగానికి
# పెద్దపీట

- ప్రభుత్వ విద్యారంగం తీరు అధ్వాన్నం
- ప్రైవేటు రంగంతో పోటీపడలేక పోతున్నారు
- లెక్చరర్లు కళాశాలలను తీర్చిదిద్దాలి
- గత పాలనలో నిరుద్యోగ సమస్య తీవ్రం
- అధికారంలోకి రాగానే 55 రోజుల్లో నియామకాలు
- ఉద్యోగ నియామకపత్రాలు అందించిన సిఎం రేవంత్‌రెడ్డి

తెలంగాణలోని ఇంటర్ కాలేజీలను గొప్పగా తీర్చి దిద్దాల్సిన బాధ్యత జూనియర్ లెక్చరర్ల మీద ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తమ ప్రభుత్వం విద్యారంగానికి పెద్ద పీట వేస్తున్నట్టు తెలిపారు. గత ప్రభుత్వంతో పోలిస్తే తమ ప్రభుత్వం ఉద్యోగ నియామకాలు వేగంగా చేపట్టిందన్నారు. గత ప్రభుత్వం సాగదీసి నిరుద్యోగుల ఆత్మహత్యలకు కారణమైందని.. కానీ తాము మాత్రం 55 రోజుల్లోనే నియామకాలు పూర్తి చేశామని రేవంత్ చెప్పుకొచ్చారు. కొత్తగా ఉద్యోగాలు పొందిన 1292 మంది జూనియర్ లెక్చరర్లకు, 240 మంది పాలిటెక్నికల్ లెక్చరర్లకు రవీంద్ర భారతిలో సీఎం రేవంత్ రెడ్డి నియామక పత్రాలు అందజేశారు.



వార్త 8లో



# అభివృద్ధి... అడుగులు





అభివృద్ధి, ప్రగతివైపు తెలంగాణ అడుగులు వేస్తోందని గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ ప్రశంసించారు. మా ప్రభుత్వం సామాజిక న్యాయం సంక్షేమానికి కట్టుబడి ఉందని తెలిపారు. తెలంగాణకు రైతులే ఆత్మ అని, వారి అభివృద్ధికి కృషి చేస్తున్నామని, ప్రజల కోసం నిరంతరం శ్రమించే వాళ్లే అన్నదాతలు అని జిష్ణుదేవ్ వర్మ కొనియాడారు.

- రైతుల అభివృద్ధికి అనేక రకాల చర్యలు
- రుణమాఫీ, రైతుభరోసా వంటి పథకాల అమలు
- రికార్డుస్థాయిలో 260 లక్షల మెట్రిక్ టన్నుల వరి ఉత్పతి
- తెలంగాణ అభివృద్ధిలో రైతుల భాగస్వామ్యం ఉంది
- గేమ్‌ఛేంజర్‌గా మహాలక్ష్మి పథకం నిలిచింది
- యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు
- తెలంగాణ అసెంబ్లీలో గవర్నర్ జిష్టుదేవ్ వర్మ ప్రసంగం
- సభకు హాజరైన విపక్షనేత కేసీఆర్

వార్త 2లో

## అసెంబ్లీ సమావేశాలకు కేసీఆర్ హాజరు

స్వాగతించిన పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు



వార్త 2లో

## గవర్నర్ చేత పచ్చి అబద్ధాలు

గాంధీభవన్ ప్రెస్ మీట్‌లా...
గవర్నర్ ప్రసంగంపై కేటీఆర్



వార్త 2లో

## 27 వరకు అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు

19న బడ్జెట్ ప్రవేశ పెట్టనున్న భట్టి


బిఎసి సమావేశంలో నిర్ణయం

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

ఈ నెల 19న తెలంగాణ బడ్జెట్‌ను రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనుంది. ఈమేరకు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన బీఏసీ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. 13న గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ ఉండనుంది. 14న హోలీ సందర్భంగా అసెంబ్లీకి సెలవు ప్రకటించారు. 17, 18 తేదీల్లో బీసీ రిజర్వేషన్, ఎస్సీ వర్గీకరణ బిల్లులు ప్రవేశపెట్టే అవకాశం ఉంది. ఈ నెల 27 వరకు బడ్జెట్ సమావేశాలు నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు. 21 నుంచి 26 వరకు పద్దులపై చర్చ ఉండనుంది.



# సైలెంట్‌గా ఉండొద్దు



- ప్రతి విషయంలోనూ అవగాహనతో ఉండాలి
- విపక్షాల విమర్శలను ధీటుగా ఎదుర్కోవాలి
- సిఎల్‌పి భేటీలో సిఎం దిశానిర్దేశం

అసెంబ్లీ సమావేశాలకు అందరు ఎమ్మెల్యేలు తప్పనిసరిగా హాజరు కావాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు.

వార్త 2లో

## తెలంగాణ ప్రతినిధుల విషయం తేల్చండి

చంద్రబాబుకు కొండా సురేఖ లేఖ



హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖల అమలు విషయమై తితిదే అధికారులకు స్పష్టమైన సూచనలు ఇవ్వాలని ఏపీ సీఎం చంద్రబాబునాయుడుకు దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ విన్నవించారు. ఈ మేరకు ఆమె బాబుకులేఖ రాశారు. 'తిరుమల వెంకన్న దర్శనం కోసం తెలంగాణ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీల సిఫార్సు లేఖలను అనుమతించాలని నిర్ణయించడం సంతోషం కలిగించింది. అయితే, తితిదే అధికారులు మీ ఆదేశాలను సరిగ్గా పట్టించుకోవడం లేదు. భక్తులకు ఇబ్బంది లేకుండా ఈ విషయంలో తితిదేకు సత్వరమే సూచనలు ఇవ్వాలని కోరుతున్నాం' అని చంద్రబాబుకు ఆమె విజ్ఞప్తి చేశారు.

# అసెంబ్లీ సమావేశాలకు కేసీఆర్ హాజరు

## స్వాగతించిన పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ తెలంగాణ అసెంబ్లీకి హాజరయ్యారు. దాదాపు 50 నిమిషాలు ముందుగానే అసెంబ్లీకి వచ్చారు. ఈ సందర్భంగా కేసీఆర్‌కు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు స్వాగతం పలికారు. అయితే గత పదిహేను నెలలుగా ప్రధాన ప్రతిపక్షనేతగా కేసీఆర్ అసెంబ్లీకి రావడంలేదన్న విమర్శల నేపథ్యంలో.. ఈసారి అసెంబ్లీకి హాజరుకావాలని నిర్ణయించుకున్నారు. . ఇందులో భాగంగా 50 నిమిషాలు ముందుగానే కేసీఆర్ అసెంబ్లీకి వచ్చారు. అసెంబ్లీకి వచ్చిన కేసీఆర్.. ముందుగా అసెంబ్లీ ఇన్నర్ లాబీలోని బీఆర్ఎస్ఎల్పీలో పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో అధినేత సమావేశమయ్యారు. అయితే కేసీఆర్ అసెంబ్లీకి వచ్చినా పలువు పార్టీ ఎమ్మెల్సీలు, ఎమ్మెల్సీలు సమయానికి సభకు రాలేదు. మంగళవారం జరిగిన ఎల్పీ సమావేశంలో బీఆర్ఎస్ సభ్యులంతా ముందుగానే అసెంబ్లీకి రావాలని కేసీఆర్ ఆదేశించిన విషయం తెలిసిందే. అయినప్పటికీ ఆ పార్టీలోని పలువురు సభ్యులు మాత్రం తీరుమార్చుకోని పరిస్థితి.మరోవైపు బీఆర్ఎస్ఎల్పీ కార్యాలయంలో ప్రతిపక్షనేత కేసీఆర్‌ను అశ్వారావుపేట కాంగ్రెస్ ఎమ్మెల్యే ఆదినారాయణ కలిశారు. మర్యాదపూర్వకంగానే కేసీఆర్‌ను కలిశానని కాంగ్రెస్ ఎమ్మెల్యే చెప్పుకొచ్చారు. గతంలో ఆదినారాయణ బీఆర్ఎస్‌లో పనిచేశారని ఈ సందర్భంగా కేటీఆర్ అన్నారు. అయితే అసెంబ్లీ లాబీలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో మాజీ మంత్రి కేటీఆర్ (ఈనీసప౹స ఓతినితిబబి౹స ఐ÷ఖీ) ముచ్చటించారు. ముఖ్యమంత్రి పేరు ఏంటంటూ కాంగ్రెస్ ఎమ్మెల్యే ఆదినారాయణను అడిగారు కేటీఆర్. రేవంత్ రెడ్డి అంటూ ఎమ్మెల్యే సమాధానం ఇచ్చారు. అయితే బీఆర్ఎస్ ప్రోడక్ట్ కాబట్టి సరైన సమాధానం చెప్పారంటూ కేటీఆర్ టీజ్ చేశారు. అయితే 2014 ఎన్నికల్లో అశ్వారావుపేట నుంచి బీఆర్ఎస్ తరవున ఆదినారాయణ పోటీ చేసిన విషయం తెలిసిందే.

# సైలెంట్‌గా ఉండొద్దు

### ప్రతి విషయంలోనూ అవగాహనతో ఉండాలి

### విపక్షాల విమర్శలను ధీటుగా ఎదుర్కోవాలి

### సీఎల్పీ భేటీలో సీఎం రేవంత్ స్పష్టమైన ఆదేశాలు



**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

అసెంబ్లీ సమావేశాలకు అందరు ఎమ్మెల్యేలు తప్పనిసరిగా హాజరు కావాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ప్రతిపక్షాలు గందరగోళం చేసే ప్రయత్నం చేస్తాయని, సంయమనంతో వ్యవహరించాలని సీఎం సూచించారు. అసెంబ్లీ ప్రాంగణంలో జరిగిన సీఎల్పీ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొని పలు సూచనలు చేశారు. సభలో వ్యవహరించాల్సిన విధానంపై ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు దిశానిర్దేశం చేశారు. ప్రజా ప్రభుత్వంలో ఇవి రెండో పూర్తిస్థాయి బడ్జెట్ సమావేశాలని, అత్యంత కీలకమైనవిగా సీఎం స్పష్టం చేశారు. ఈ 15నెలల్లో ప్రజా ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలపై పూర్తిగా చర్చించుకునేందుకు ఈ సమావేశాల్లో అవకాశం ఉందన్నారు. సభ్యులందరూ కచ్చితంగా రావాల్సిందేనని, ప్రతిపక్షాల విమర్శలను ధీటుగా ఎదుర్కోవాలన్నారు. సమావేశాల్లో సభ్యులంతా సమన్వయంతో ముందుకెళ్లాలన్నారు. అంశాల వారీగా ప్రిపేర్ అయి సభకు రావాలని తెలిపారు. సభ్యుల హాజరుపై ప్రభుత్వ విప్‌లు పర్యవేక్షించాలని సూచించారు. కొందరు ఎమ్మెల్యేలు అసెంబ్లీని నిర్లక్ష్యం చేస్తున్నారని ఈ సందర్భంగా సీఎం అసహనం వ్యక్తం చేశారు. హాజరైతేనే సభలో ఏం జరుగుతుందో తెలుస్తుందన్నారు. సీఎల్పీ భేటీలో మాట్లాడుతుండగా బయటకు వెళ్లిన నాగార్జునసాగర్ ఎమ్మెల్యే జైవీర్‌పై సీఎం అసహనం వ్యక్తం చేశారు. కొందరు కాంగ్రెస్ ఎమ్మెల్యేల తీరుపై అసహనం వ్యక్తం చేశారు. 'చాలామంది సీరియస్ గా పనిచేయట్లేదు. ఒకసారి గెలవడం గొప్పకాదు. మరోసారి అసెంబ్లీకి రావడమే గొప్ప. చాలా మంది బీఆర్ ఎస్ పట్ల సైలెంట్ గా ఉంటున్నారు. అలా చేస్తే మీ మీద అభ్యర్థిని పెట్టరు అనుకుంటున్నారా.. అలా అస్సలు ఊహించుకోకండి. వాళ్ల గురించి నాకు బాగా తెలుసు. రాజకీయాల్లోకి వచ్చిన తర్వాత అన్నింటికీ ధైర్యంగా ముందుకెళ్లాలి' అంటూ చెప్పుకొచ్చారు సీఎం రేవంత్. మీటింగ్ మధ్యలో నాగార్జున సాగర్ ఎమ్మెల్యే జయవీర్ బయటకు వెళ్లడంపై సీఎం రేవంత్ సీరియస్ అయ్యారు. 'ఓ వైపు నేను ఇంత సీరియస్ గా మాట్లాడుతుంటే అతనేంటి అలా వెళ్తున్నారు. ఇంత నాన్ సీరియస్ గా ఉంటే ఎలా.. మనం మరోసారి గెలవాలంటే చాలా సీరియస్ గా పనిచేయాల్సిందే. రాజకీయాలు అంటే పిల్లలాటలు కాదు. అందరం కలిసి పనిచేస్తేనే మరోసారి మన ప్రభుత్వం వస్తుంది. కొందరి వల్ల ప్రభుత్వానికి చెడ్డ పేరు రావొద్దు. ఇక నుంచి అందరూ సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండాలి. వచ్చే నెల 6వ తేదీ నుంచి అన్ని జిల్లాల ఎంపీలు, ఎమ్మెల్యేలతో కలిసి లంచ్ మీటింగ్ పెట్టుకుందాం. అందరి పనితీరుపై చర్చిద్దాం' అంటూ సీరియస్ గా క్లాస్ తీసుకున్నారు.

# గవర్నర్ ప్రసంగంలో కొత్తదనం ఏమీ లేదు

### గ్యారెంటీలపై గాంధీ కుటుంబం హామీ ఇవ్వాలి

### ఎమ్మెల్సీ కవిత

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

గవర్నర్ ప్రసంగంలో కొత్తదనం ఏమీ లేదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. గాంధీ కుటుంబానికి కేవలం ఎన్నికల సమయంలోనే తెలంగాణ గుర్తొస్తుందా ? అంటూ ప్రశ్నించారు. ప్రభుత్వం విఫలమవుతున్న నేపథ్యంలో గాంధీ కుటుంబం బాధ్యత తీసుకోవాలన్నారు. గాంధీ కుటుంబం సంతకాలు చేసిన గ్యారెంటీలను చూసే ప్రజలు ఓట్లు వేశారని.. స్థానిక కాంగ్రెస్ నాయకులను చూసి ప్రజలు ఓట్లు వేయలేదన్నారు. బాధ్యత తీసుకొని గాంధీ కుటుంబం తెలంగాణ ప్రజలకు జవాబు చెప్పాలన్నారు. గవర్నర్ ప్రసంగాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఎన్నికల సమయంలో గాంధీ కుటుంబం వచ్చి ఇచ్చిన హామీల అమలుపై ప్రస్తావనే లేదని.. అబద్దాలనే మళ్లీ అందమైన భాషలో చెప్పే ప్రయత్నం చేశారని విమర్శించారు.



సమావేశాల్లో ప్రభుత్వాన్ని ఎండగడుతామన్నారు. రూ.లక్షా50వేల కోట్ల అప్పులు చేసినా ఒక్క హామీని కూడా సంపూర్ణంగా అమలు చేయలేదని ఆరోపించారు. మహిళలకు నెలకు రూ.2500 ఇస్తామన్న హామీని విస్మరించిందని మండిపడ్డారు.

# అభివృద్ధి...అడుగులు





### రైతుల అభివృద్ధికి అనేక రకాల చర్యలు

### రుణమాఫీ, రైతుభరోసా వంటి పథకాల అమలు

### రికార్డుస్థాయిలో 260 లక్షల మెట్రిక్ టన్నుల వరి ఉత్పత్తి

### తెలంగాణ అభివృద్ధిలో రైతుల భాగస్వామ్యం ఉంది

### గేమ్‌ఛేంజర్‌గా మహాలక్ష్మి పథకం నిలిచింది

### యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు

### తెలంగాణ అసెంబ్లీలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రసంగం

### సభకు హాజరైన విపక్షనేత కేసీఆర్








**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

అభివృద్ధి, ప్రగతివైపు తెలంగాణ అడుగులు వేస్తోందని గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ ప్రశంసించారు. మా ప్రభుత్వం సామాజిక న్యాయం సంక్షేమానికి కట్టుబడి ఉందని తెలిపారు. తెలంగాణకు రైతులే ఆత్మ అని, వారి అభివృద్ధికి కృషి



చేస్తున్నామని, ప్రజల కోసం నిరంతరం శ్రమించే వాళ్లే అన్నదాతలు అని జిష్ణుదేవ్ వర్మ కొనియాడారు. 260 లక్షల మెట్రిక్ టన్నుల వరి ఉత్పత్తి చేసి దేశంలోనే తెలంగాణ రికార్డు సృష్టించిందని ప్రశంసించారు. తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు బుధవారం ఉదయం గవర్నర్ ప్రసంగంతో ప్రారంభమయ్యాయి. ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ ప్రసంగించారు. తెలంగాణ భౌగోళిక ప్రాంతమే కాదని, ఒక భావోద్వేగ ప్రాంతమని, స్థిరత్వం, దృఢ సంకల్పానికి గుర్తు తెలంగాణ అని అన్నారు. తెలంగాణ అభివృద్ధిలో రైతుల భాగస్వామ్యం ఉందని, రైతులకు మద్దతివ్వడం వారిని శక్తిమంతులుగా తీర్చిదిద్దడమే తమ బాధ్యత అని, దేశంలోనే అత్యధికంగా ధాన్యం పండిస్తున్న రాష్ట్రం తెలంగాణ అని తెలియజేశారు. రైతులకు రుణమాఫీ చేశామని, ఇదే రైతుల పట్ల తమ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. 25.35 లక్షల మంది రైతులకు ప్రయోజనం కల్పించామని, ఎకరానికి రూ.12 వేల చొప్పున రైతులకు అందిస్తున్నామని, రైతు నేస్తం అమలు చేస్తున్నామని, వరికి రూ.500 చొప్పున బోనస్ ఇస్తున్నామని, రైతుల కోసం వ్యవసాయ కమిషన్ ఏర్పాటు చేశామన్నారు. గేమ్‌ఛేంజర్‌గా మహాలక్ష్మి పథకం నిలిచిందని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణి కల్పిస్తున్నామని జిష్ణుదేవ్ వర్మ వివరించారు. ఘనమైన సంస్కృతి నిలయం తెలంగాణ అని అన్నారు. అన్ని వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. రైతుల అభివృద్ధి కోసం ప్రత్యేక చర్యలు తీసుకున్నామని చెప్పారు. ప్రజల కోసం గద్దర్, అంజయ్య వంటి ఎందరో కృషి చేశారన్నారు. జననీ జయకేతనం రాష్ట్ర గీతంగా చేసుకున్నామని తెలిపారు. సామాజిక న్యాయం, అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహం ఆవిష్కరించుకున్నామన్నారు. తెలంగాణ ప్రజల కలల సాకారానికే ఈ బడ్జెట్ అని అన్నారు. ప్రజలే కేంద్రంగా పాలన కొనసాగుతోందని గవర్నర్ వెల్లడించారు. ల్గ÷తులకు మద్దతివ్వడం, వారిని శక్తిమంతులుగా తీర్చిదిద్దడమే లక్ష్యమన్నారు. దేశంలోనే ధాన్యం పండిస్తున్న రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. రైతులకు రుణమాఫీ చేశామని.. ఇదే రైతుల పట్ల చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. 23.35 లక్షల మంది రైతులకు ప్రయోజనం కల్పించామని తెలిపారు. ప్రజలే కేంద్రంగా పాలన సాగుతోందని, రాష్ట్ర అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రైతులు, మహిళలు, యువతకు అన్ని విధాలా సహకారం అందిస్తామని చెప్పారు. రైతుల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, ఘనమైన సంస్కృతికి నిలయం తెలంగాణ అని పేర్కొన్నారు. తెలంగాణ పురోగమించడమే కాదు.. రూపాంతరం చెందుతోందన్నారు. సమ్మిళిత, స్వయం సమృద్ధి, సాధికార తెలంగాణ విజన్‌తో పని చేస్తున్నట్లు తెలిపారు. అభివృద్ధి, సమృద్ధికి దిక్సూచిగా ఉండేలా తెలంగాణ నమూనా ఉండాలని, తెలంగాణ భౌగోళిక పాత్రమే కాదు.. ఒక భావోద్వేగమన్నారు. తెలంగాణ స్థిరత్వం, దృఢసంకల్పానికి గుర్తు అన్నారు.రైతుల స్వేదం, కష్టం మన ప్రజలను పోషిస్తోందన్నారు. 260లక్షల మెట్రిక్ టన్నుల వరి ఉత్పత్తితో దేశంలోనే తెలంగాణ రికార్డు సృష్టించిందని తెలిపారు. ఇది మన రైతుల స్థిరత్వం, అంకిత భావానికి ఓ సాక్ష్యమన్నారు. రూ.2లక్షల పంట రుణమాఫీని అమలు చేస్తున్నట్లు గవర్నర్ పేర్కొన్నారు. ఇది ప్రభుత్వం చేసిన వాగ్దానాల నిర్దిష్ట కాల అమలుకు సాక్ష్యమన్నారు. రైతు భరోసా కింద నేరుగా ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు చెప్పారు. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు ద్వారా యువతకు సాధికారత లభిస్తోంది. అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ల ద్వారా అగ్రశ్రేణి శిక్షణ అందుతోంది. సివిల్ సర్వీసు పరీక్షల ఆశావహుల కోసం రాజీవ్‌గాంధీ సివిల్స్ అభయహస్తం పథకం తెచ్చాం. గతేడాది 55 వేల మందిగా పైగా యువత పభుత్వోద్యోగాలు పొందారు. ఆరోగ్యశ్రీ పథకం కవరేజీ రూ.10 లక్షల వరకు పెంచాం. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు బిల్లు ప్రతిపాదించాం. ఎస్సీ ఉపవర్గీకరణ కోసం బిల్లును ప్రవేశపెట్టనున్నామని గవర్నర్ అన్నారు. గవర్నర్ ప్రసంగం అనంతరం శాసనసభ గురువారానికి వాయిదా పడింది. సమావేశాలకు ప్రతిపక్ష నేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు హాజరయ్యారు. గవర్నర్ ప్రసంగిస్తున్న సమయంలో విపక్ష సభ్యులు నిరసనలు వ్యక్తం చేశారు.

# గవర్నర్ చేత పచ్చి అబద్ధాలు

## గాంధీభవన్ ప్రెస్ మీట్‌లా... గవర్నర్ ప్రసంగంపై కేటీఆర్

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

గాంధీ భవన్‌లో కాంగ్రెస్ కార్యకర్తల ప్రెస్‌మీట్‌లా గవర్నర్ ప్రసంగం ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ల కల్వకుంట్ల తారకరామారావు విమర్శించారు. గవర్నర్ ప్రసంగం అనంతరం శాసనసభ మీడియా పాయింట్‌లో విలేకరులతో మాట్లాడారు. ప్రజలకు ఇచ్చిన 420 హామీలు ఈ ప్రభుత్వం, ఆరు గ్యారంటీల గురించి ఏమైనా కొత్త విషయాలు చెబుతారేమోనని అనుకున్నామన్నారు. 'గత 15నెలల పేలవమైన, అట్టర్‌ఎ÷-లాప్ పరిపాలన గురించి ప్రాయశ్చిత్తం చేసుకునేవిధంగా గవర్నర్ ప్రసంగం ఉంటుందని భావించాం. ఇది గవర్నర్ ప్రసంగం లేదు. ఒకమాటలో చెప్పాలంటే గాంధీ భవన్‌లో కాంగ్రెస్ కార్యకర్తల ప్రెస్‌మీట్‌లా ఉంది తప్పా.. గవర్నర్ ప్రసంగంలా లేదు. గవర్నర్ నోటి వెంట ఒకటికాదు రెండు చాలా అబద్దాలు చెప్పించారు. గవర్నర్ నోటివెంట అసత్యాలు పలకాల్సి రావడంపై బాధపడుతున్నాం. కాంగ్రెస్ సర్కారు ఘోర వైఫల్యం వల్ల ఈ రోజు రాష్ట్రంలో రైతాంగం ఆందోళనలో ఉందని కేటీఆర్ తెలిపారు. రాష్ట్రంలో ఎక్కడికక్కడ పంటలు ఎండిపోతున్నయ్. ఇప్పటికే 480 పైచీలుకు రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. కనీసం ఒక మాట రైతులకు స్వాంతన చేకూర్చే, ఉపశమనం, భరోసా ఇచ్చేమాట గవర్నర్ నోటినుంచి వస్తుందేమోననని ఆశించాం. పంటలు ఎండిపోకుండా కాపాడుతాం. పంటలకు నీరు ఇస్తాం. బుద్ధి తెచ్చుకున్నాం. ఇకనైనా బుద్ధితో మెదులుతామని చెప్పి ఒక్క మాట చెబుతారని అనుకున్నాం. వారి నోటివెంట ఒక్క మాట రాలేదు. అసలు ఈ రోజు వరకు రాష్ట్రంలోని ఏ గ్రామంలో కూడా 25శాతం నుంచి 30శాతానికి మించి రుణమాఫీ జరుగలేదు. దీనిపై పోయిన శాసనసభలో ప్రభుత్వాన్ని అడిగినం. సీఎం సొంత ఊరికి పోదామా? సొంత నియోజకర్గానికి పోదామా? ప్లేస్, సమయం మీ ఇష్టం.. ఊరు మీష్టం అని చెప్పాం. ఒక ఊరిలో వందశాతం రుణమాఫీ జరిగితే మేం అందరం రాజీనామా చేస్తామని చెప్పాం. కానీ, మళ్లీ ఈ రోజు గవర్నర్ నోటివెంట రుణమాఫీ అయిపోయింది.. లక్షలాది మంది రైతులు సంతోషంగా ఉన్నరని గవర్నర్‌తో అబద్దాలు చెప్పించి.. గవర్నర్ స్థాయిని సైతం దిగజార్చి మరోసారి కాంగ్రెస్ ప్రభుత్వం తన భ్రష్టత్వాన్ని, నీచత్వాన్ని బయటపెట్టుకుంది' అంటూ కేటీఆర్ మండిపడ్డారు. పెట్టుబడి సాయం అందని రైతులు, రుణమాఫీ కాక.. కేసీఆర్ హయాంలో ఉన్న రైతుబంధును సైతం కనీసం అమలు చేసే పరిస్థితి లేక ఆగమాగమైపోతుంటే.. రైతుబంధు మొత్తం అందింది.. అది మాత్రమే కాకుండా రైతు కూలీలకు సహాయం చేస్తున్నామని గవర్నర్ నోటి వెంట అబద్దాలు చెప్పించడమంటే గవర్నర్‌కు కూడా అవమానం. గవర్నర్ దీన్ని గుర్తించాలి. సాగునీటి సంక్షోభం రోజురోజుకు తీవ్రమవుతుంది. కేసీఆర్‌పై ద్వేషంతో, బీఆర్ఎస్‌పై గుడ్డి కోపంతో మేడిగడ్డకు మరమ్మతులు చేయకుండా 15నెలలు ఎండపెట్టడం వల్ల గోదావరి పరీవాహక ప్రాంతంలో ఎండిపోతున్న ప్రతి ఎకరా పంటకు బాధ్యత తీసుకోవాల్సింది రేవంత్‌రెడ్డి అనే ఈ ముఖ్యమంత్రి. రేవంత్‌రెడ్డి అనే చేతగాని ముఖ్యమంత్రి వల్ల రాష్ట్రంలో లక్షలాది ఎకరాల్లో పంటలు ఎండుతున్నాయి. పంట ఎండిపోయి రైతులు అవస్థలుపడుతున్న రైతులు.. పంటలకు నిప్పుపెట్టుకుంటున్నరు రైతులు, పొలాల్లో గొర్రెలు మేకలను మేపుతున్న రైతులు గవర్నర్ ప్రసంగం నుంచి ఒక్క మాట కోసం ఇవాళ ఎదురుచూశారు. మేం పంటలు ఎండిపోకుండా కాపాడుతాం.. మేం ఉన్నాం.. ఈ ప్రభుత్వం మీకు భరోసా ఇస్తుంది. మేడిగడ్డను రిపేర్ చేస్తాం. ఇన్నిరోజులు కేసీఆర్‌పై కోపంతో తప్పు చేశామని ప్రాయశ్చిత్తం చేసుకుంటరనుకున్నామని.. కానీ, ఆ సోయి ఈ ప్రభుత్వానికి లేదు. కనీసం ఒక మాట మాత్రంగా కూడా ఎండుతున్న పంటలు, సాగునీటి సంక్షోభం.. 480 మంది రైతుల ఆత్మహత్యలపై ఒక్కమాట మాట్లాడకపోవడం అంటే రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ప్రాధాన్యతలు ఎట్ల ఉన్నయో దీన్ని బట్టే తెలుసుకోవచ్చని అంటూ కేటీఆర్ విమర్శించారు.

# పిఠాపురంలో 14న జరిగే జనసేన పార్టీ ఆవిర్భావ సభను విజయవంతం చేయాలి...

## – ఉమ్మడి నల్గొండ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ కోట్రా గోవర్ధన్



**అడవిదేవులపల్లి,అక్షిత ప్రతినిధి:-**

మార్చి 14న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పిఠాపురం నియోజకవర్గం చిత్రాడ లో జరగబోయే జనసేన పార్టీ 12వ ఆవిర్భావ సభను విజయవంతం చేయాలని ఉమ్మడి నల్గొండ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ కోట్రా గోవర్ధన్ అన్నారు.జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ నేమూరి శంకర్ గౌడ్,ఉమ్మడి నల్గొండ జిల్లా ఇంచార్జ్ మేకల సతీష్ రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం అడవిదేవులపల్లి మండల కేంద్రంలో ఆవిర్భావ సభ పోస్టర్ ను ఆయన ఆవిష్కరణ చేసి అనంతరం మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాల్లో జనసేన పార్టీ రోజు రోజుకు బలోపేతం అవుతుందని అన్నారు.ఏపీ డిప్యూటీ సీఎం జనసేన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు పవన్ కళ్యాణ్ నేతృత్వంలో రెండు తెలుగు రాష్ట్రాల్లో జనసేన పార్టీ కార్యకర్తలు ప్రజా సంక్షేమం కోసం సైనికుల లాగా పని చేసేందుకు ఎప్పుడు ముందుంటారని అన్నారు.14న జరిగే సభకు ఉమ్మడి నల్గొండ జిల్లా నుండి పెద్ద ఎత్తున జన సైనికులు వీర మహిళలు మెగా అభిమానులు తరలి రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కనకయ్య, ఎస్ కే జానీ పాషా,తరుణ్, లింగయ్య,వలి రాజు,బాలస్వామి,బండి బ్రహ్మయ్య,తదితరులు పాల్గొన్నారు.

# మాజీ శాసనసభ్యులుఎడ్ల గోపయ్య సేవలు స్ఫూర్తిదాయకం.

## కొప్పుల వేనారెడ్డి. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్



**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:**

సూర్యాపేట తుంగతుర్తి కోదాడ ప్రాంతాలలో 60 సంవత్సరాల క్రితం పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు ఉచిత విద్యను అందించుటకు సూర్యపేట మాజీ శాసనసభ్యులు ఎడ్ల గోపయ్య ఎంతో సేవ తత్పరంతో హాస్టల్స్ స్థాపించి ఉచితంగా భోజనం, వసతి, విద్య కల్పించి ఎంతోమంది విద్యార్థులకు విద్యాదానం చేసిన గొప్ప విద్యాదాత ఎడ్లగోపయ్య అని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేనా రెడ్డి అన్నారు .ఎడ్ల గోపయ్య సేవలు మరువలేమని, వారి సేవలను స్ఫూర్తిగా తీసుకొని సమాజ సేవకు నేను ముందుంటానని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేనా రెడ్డి అన్నారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో రాపోల్ల గుడి దగ్గర గల ఎడ్ల గోపయ్య విగ్రహం దగ్గర జరిగిన ఎడ్ల గోపయ్య వర్ధంతి కార్యక్రమం మాల మహానాడు ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎడ్ల ముక్కంటి అధ్యక్షతన జరిగింది. ఈ వర్ధంతి కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఈరోజే సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి బాధ్యతలు స్వీకరించిన అనంతరం కొప్పుల వేనా రెడ్డి ఎడ్ల గోపయ్య వర్ధంతి కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొని గోపయ్య విగ్రహానికి పుష్పాంజలి ఘటించి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పూర్వ ప్రభుత్వ న్యాయవాది తల్లమల్ల హసేన్ మాల మహానాడు సూర్యాపేట గౌరవ అధ్యక్షులు బోల్లెద్దు దశరథ , బోల్లెద్దు బుచ్చి రాములు, బోల్లెద్దు గోపయ్య, న్యాయవాదులు ఏడిండ్ల అశోక్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ న్యాయవాది వసంత సత్యనారాయణ పిల్లే యాదవ్ పిండిగ అశోక్, మాల మహానాడు సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బొయిల అఖిల్ , ఎడ్ల గోపయ్య మనవడు ఎడ్ల గోపి ,పిడమర్తి శంకర్, వల్దాసు దేవేందర్ , నామ వేణు తదితరులు పాల్గొని ఎడ్ల గోపయ్య విగ్రహానికి పుష్పాంజలి ఘటించి ఘన నివాళు లర్పించారు.

# ఘనంగా నంద్యాల దయాకర్ రెడ్డి జన్మదిన వేడుకలు



**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి :**

రాష్ట్ర బీఆర్ఎస్ నాయకులు, న్యాయవాది , నల్గొండ జిల్లా క్రైస్తవ సంఘం గౌరవ సలహాదారులు నంద్యాల దయాకర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని రామకోటి తండా చార్లెట్ అనాధ పిల్లల ఆశ్రమము నందు క్రైస్తవ రాష్ట్ర నాయకులు బేతేస్తా మినిస్ట్రీస్ వ్యవస్థాపక అధ్యక్షులు బిషప్ దుర్గం ప్రభాకర్ హెప్సిబా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఆశ్రమంలో ఉన్న అనాధ పిల్లలకు పండ్లు పంపిణీ చేశారు.వారి కొరకు సూర్యాపేట నియోజకవర్గ ఫాస్టర్ ఫెలోషిప్ అధ్యక్షులు డాక్టర్ జలగం జేమ్స్, సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షులు బ్రదర్ జాటోత్ డేవిడ్ రాజు ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ఈ కార్యక్రమం లో గౌరవ సలహాదారులు రెవ. బొక్క ఏలీయా రాజు, పెన్ పహాడ్ మండల అధ్యక్షులు రెవ. డా.డి. జాన్ ప్రకాష్, సూర్యాపేట రూరల్ వర్కింగ్ ప్రెసిడెంట్ రెవ ఏర్పుల క్రిస్టోఫర్, పాస్టర్ రెడ్డి పల్లి ప్రేమ్ సాగర్, నకిరేకంటి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# గుంతలు తీశారు పూడ్చడం మరిచారు ..





## -తెరుచుకున్న మ్యాన్ హోల్ లు పట్టించుకోని అధికారులు

## – బిజెపి నాయకులు గుండె గణేష్ ముదిరాజ్



**మియాపూర్ అక్షిత ప్రతినిధి :**

ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాల్సిన అధికారులు పట్టించుకోకపోవడం తో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని మియాపూర్ డివిజన్ మక్త విలేజ్ లో గత కొన్ని రోజుల క్రితం త్రాగు నీటి పైపులైన్ మరమ్మతుల కోసం రెండు మూడు చోట్ల గుంతలు తీసి మరమ్మతులు చేశారు. మ్యాన్ హెూల్ గుంతలో వాహనదారులు పడకుండా ఉండేందుకు దానిపై సెంట్రింగ్ కట్టెలు అడ్డం పెట్టి మ్యాన్ హెూల్ మూతను పైన ఏర్పాటు చేశారు. దాన్నే పక్కాగా ఏర్పాటు చేసి ఉంటే బాగుండేదని స్థానికులు అంటున్నారు. పక్కనే పాఠశాల ఉండడంతో స్కూల్ విద్యార్థులు, తల్లిదండ్రులు, స్కూల్ బస్సులు తిరుగుతుంటాయి. ఎవరైనా గుంతల్లో పడే ప్రమాదం ఉందని ఆరోపిస్తున్నారు. త్రాగు నీటి వృధాను అరికట్టారు. కానీ గుంతలపై మూత ఏర్పాటు చేయాలనీ గ్రామస్తులు కోరుతున్నారు. గత కొన్నాళ్ళుగా ఈ విషయం అధికారుల దృష్టి కీ తీసుకెళ్లగా మూత తెచ్చి పెట్టారు. కానీ పకడ్బ%శీ%దిగా ఏర్పాటు చేయలేదు. అధికారులు ఎవరు పట్టించుకోకపోవడం తో పరిస్థితి దారుణంగా ఉందని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్త%శీ% చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మ్యాన్ హెూల్స్ పై మూతలు ఏర్పాటు చేసి, సమస్య లేకుండా చూడాలని వారు కోరుతున్నారు. లేదంటే ఉన్నతాధికారుల దృష్టి కీ తీసుకెళ్తామని బిజెపి సీనియర్ నేత గుండె గణేష్ ముదిరాజ్ హెచ్చరించారు.

# సూర్యాపేట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గా గట్టు శ్రీనివాస్ ప్రమాణస్వీకారం



**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి :**

సూర్యాపేట రూరల్ టేకుమట్ల గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ జిల్లా నాయకులు తెలంగాణ రాష్ట్ర పర్యటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి గారి ముఖ్య అనుచరుడు గట్టు శ్రీనివాసు బుధవారం నాడు సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేశారు ఈ సందర్భంగా గట్టు శ్రీనివాస్ మాట్లాడుతూ తమ నియామకానికి సహకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి , వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు , మాజీ మంత్రి జానారెడ్డి, నల్గొండ పార్లమెంటు సభ్యులు రఘువీర్ రెడ్డి, టి పి సి సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాష్ట్ర పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి , కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్ ని మార్కెట్ కార్యదర్శి సంతోష్ కుమార్ శాలువాతో సన్మానించి పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత వచ్చేంత వరకు ఉద్యోగ పరీక్ష ఫలితాలను నిలుపుదల చేయాలి

## బోడ సునీల్

**శాలిగౌరారం మార్చి 12 అక్షిత న్యూస్ :**

ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు చట్టం వచ్చేంత వరకు ఎలాంటి పరీక్ష ఫలితాలను విడుదల చేయద్దని ఎంఆర్పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు,ఉమ్మడి నల్గొండ జిల్లా కోఆర్డినేటర్ బోడ సునీల్ మాదిగ డిమాండ్ చేశారు.ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు నల్లగొండ జిల్లా శాలిగౌరారం మండలంలో ఎమ్మార్పిఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలను ఎమ్మార్పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు ఉమ్మడి నల్లగొండ జిల్లా కో-ఆర్డినేటర్ బోడ సునీల్ మాదిగ ప్రారంభించారు.ఈ సందర్భంగా బోడ సునీల్ మాదిగ మాట్లాడుతూ గత సంవత్సరం ఆగస్టు 01న సుప్రీంకోర్టు వర్గీకరణ రాష్ట్రాలు చేసుకునే అవకాశం ఉందని చెప్పిన వెంటనే నిండు అసెంబ్లీ సాక్షిగా మాట్లాడిన రేవంత్ రెడ్డి వర్గీకరణ అమలు చేయకుండా మాదిగలను మోసం చేస్తున్నాడన్నారు.డా. జస్టిస్ షమీమ్ అక్తర్ కమిషన్ లో లోపాలను సవరణ చేసి ఈ తెలంగాణ రాష్ట్రంలో మాదిగలు ముప్పై రెండు లక్షలకుపై ఉన్న మాదిగలకు రావాల్సింది 11./. శాంతం కానీ 9./.నిర్ణయించి మాదిగలను తక్కువ జనాభా చూపెడుతూ మాకు రావాల్సిన వాటాను మాల కులాన్నికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం దోచిపెడుతున్నాదన్నారు.ఎస్సీ వర్గీకరణ చట్టం అమలు చేయక ముందే గ్రూపు1, గ్రూపు2, గ్రూపు 3లతో పాటు ఇతర అన్ని ఉద్యోగ పరీక్ష ఫలితాలను విడుదల చేస్తున్న ప్రభుత్వం వాటిని వెంటనే వాయిదా వేయాలని,లేని పక్షంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చెప్పాదుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ మండల ఇంచార్జ్ కారుపాటి అంబేద్కర్ మాదిగ, ఎమ్మర్పిఎస్ మండల నాయకులు



బట్ట శ్రీనివాస్, బట్ట సైదులు, బాకీ వెంకన్న, మాగి నాగయ్య,బొడ్డు నాగరాజు, దుపెల్లి అశోక్, వేముల శ్రీకాంత్, తోటకూరి సతీష్, బట్ట తిరుమలేష్, బట్ట రఘు,తాటిపాముల జనర్దన్, జింక మధు, గద్దల నగేష్, బట్ట కిరణ్, బట్ట గణేష్, బట్ట అనిల్, బట్ట నరసింహ, ఈదుల నాగేష్, ఉడుగు నరేష్, మాగి వెంకటేష్, పెండెల ప్రశాంత్ మాదిగలు తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్లో రైతులు ఎదుర్కొనే ప్రతి సమస్యను పరిష్కరిస్తాం

## సూర్యాపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేనారెడ్డి



**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:**

రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాంరైతులందరికీ అందుబాటులో ఉంటూ ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించేందుకు కృషి చేస్తాము.త్వరలో సూర్యాపేట మార్కెట్లో అగ్రికల్చర్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేస్తాంఅలాగే మార్కెట్లో పెద్ద ఎత్తున అభినందన సభ కూడా నిర్వహిస్తాం సీనియర్ నాయకులు అనుభవం కలిగిన వారితోనే మార్కెట్ పాలకవర్గం ఏర్పడింది మార్కెట్ పాలకవర్గ ఏర్పాటుకు సహకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జి రాంరెడ్డి దామోదర్ రెడ్డి, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర్ రావు, ఎంపీ రఘువీర్ రెడ్డిలతో పాటు పెద్దలు కుందూరు జానారెడ్డి, ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డికి ధన్యవాదాలు. తెలిపారు ఈ యొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపి గజమాలతో సత్కరించారు ఈ యొక్క కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు అంజాద్ అలీ, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి చెక్కిలం రాజేశ్వరరావు మాజీ కౌన్సిలర్లు బైరు శైలేందర్ ఎలిమినేటి అభినయ్, వేములకొండ పద్మ, మామిడి గౌరయ్య, కాంగ్రెస్ నాయకులు రహీం, అయూబ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు

# యువజన కాంగ్రెస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇన్చార్జి గా జెర్రిపోతుల అంజని

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**



ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండలానికి చెందిన రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ ని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యువజన కాంగ్రెస్ ఇంచార్జ్ గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి.ఈ సందర్భంగా అంజనీ మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఈ అవకాశం కల్పించిన జెక్కిడి శివ చరణ్ రెడ్డి కి తెలంగాణ యూత్ కాంగ్రెస్ ఇంచార్జ్ సురభి కి తెలంగాణ యూత్ కాంగ్రెస్ ఇంచార్జ్ ఖలీద్ భాయ్ కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసారు.

# రూ.3 లక్షలు కాదు 10 లక్షలు ఇవ్వాలి

## బీసీలకు రాజీవ్ వికాసం వర్తింప చేయాలి

## బిసి నేత లింగంగౌడ్

**మిర్యాలగూడ, మార్చి 12 అక్షిత ప్రతినిధి :**

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన మొదటి అసెంబ్లీ సమావేశాల్లోనే బీసీల అభివృద్ధి కోసం బీసీ సబ్ ప్లాన్ ప్రవేశపెడతామని, బీసీల సంక్షేమానికి ప్రతి ఆర్థిక సంవత్సరం 20 వేల కోట్ల నిధులు కేటాయిస్తామని అధికారంలోకి రాకమందు కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో స్పష్టంగా ప్రకటించి, ఇప్పుడు వెనకడుగు వేస్తుందని కామారెడ్డి డిక్లరేషన్ కు కట్టుబడి ఉండాల్సిందేనని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీల జనాభా లెక్కలు రాష్ట్ర ప్రభుత్వమే 56 శాతం ఉన్నారని అధికారికంగా తేల్చిన దరిమిలా బీసీ జనాభా ప్రకారం బడ్జెట్లో నిధులు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. బంటు వెంకటేశ్వర్లు, ఎర్రబెల్లి దుర్గయ్య, కుమ్మరికుంట్ల సుధాకర్, దోనేటి శేఖర్ పాల్గొన్నారు.



www.aakshitha.com People's voice అక్షిత జాతీయ దినపత్రిక AKSHITHA NATIONAL DAILY

## సంపాదకీయం...

# వాణిజ్య యుద్ధం ట్రంప్‌నకు చైనా హెచ్చరిక!

# మన వైఖరేమిటి?

**అమెరికా వాంఛిస్తున్న మాదిరి యుద్ధమే కోరుకుంటే అది సుంకాల పోరు, వాణిజ్య పోరు లేదా మరేదైనా యుద్ధాన్ని కోరుకుంటే కడవరకు పోరాడేందుకు తాము సిద్ధమని చైనా ప్రకటించింది. ఈ మేరకు అమెరికాలోని చైనా రాయబార కార్యాలయం ఎక్స్ పోస్టులో సవాలు విసిరింది. రెండవసారి అధికారానికి వచ్చిన తరువాత తొలిసారి అమెరికా పార్లమెంటు ఉభయ సభలను ఉద్దేశించి మంగళవారం నాడు ప్రసంగించిన ట్రంప్ ఏప్రిల్ రెండవ తేదీ నుంచి చైనా, భారత్‌లపై ప్రతి సుంకాలు అమల్లోకి వస్తాయని చెప్పాడు. తాను విధించే సుంకాలు మరోసారి అమెరికాను ధనవంతురాలిగా, గొప్పదానిగా చేస్తాయని చెప్పుకున్నాడు.**



మోటారు వాహనాలపై భారత్ వంద శాతానికి మించి పన్నులు విధిస్తున్నదని, అమెరికా వేస్తున్నదాని కంటే రెట్టింపు చైనా పన్నులున్నాయని, తాము మిలిటరీ సాయం చేస్తున్నప్పటికీ దక్షిణ కొరియా నాలుగు రెట్లు ఎక్కువగా సుంకాలు విధిస్తున్నదని ట్రంప్ ఆరోపించాడు. దశాబ్దాల తరబడి ఇతర దేశాలు తమ మీద పన్నులు విధిస్తున్నాయని ఇప్పుడు తమ వంతు వచ్చిందన్నాడు. లేడిపిల్ల కన్నీళ్లను చూసి వేటగాడి మనసు మారుతుందా? మారదు గనుకనే అమీతుమీ తేల్చుకొనేందుకు చైనా నిర్ణయించింది.మరి మన దేశం! ట్రంప్ ప్రకటించిన మేరకు నిజంగానే సుంకాలు అమల్లోకి వస్తే ఏటా మన దేశానికి 700 బిలియన్ డాలర్లు నష్టమని సిటీ పరిశోధన సంస్థ విశ్లేషకులు ప్రకటించారు. 2030 నాటికి ఉభయ దేశాల వాణిజ్య లావాదేవీలను 500 బిలియన్ డాలర్లకు పెంచాలని ఇటీవల ప్రధాని నరేంద్ర మోడీ అమెరికా పర్యటనకు వెళ్లినపుడు ఒక అవగాహనకు వచ్చారు. ఆ మేరకు అక్టోబరులో ఒప్పందం కుదరవచ్చని వార్తలు వచ్చాయి. కానీ దాన్ని దెబ్బతీసే విధంగా ట్రంప్ సుంకాల ప్రకటన వెలువడ నుందని ఉప్పందిందేమో మార్చి ఎనిమిదవ తేదీవరకు ఉన్న కార్యక్రమాలన్నింటినీ రద్దు చేసుకొని మన వాణిజ్య మంత్రి పియూష్ గోయల్ ఆకస్మికంగా వాషింగ్టన్ బయలుదేరి వెళ్లారు. అక్కడి వాణిజ్య మంత్రితో మాట్లాడారు. అయినప్పటికీ ఆ తరువాతే ట్రంప్ ప్రకటన వెలువడింది. వెళ్లటం తప్పని కాదు, ఉన్న కార్యక్రమాలన్నీ రద్దు చేసుకొని అంత ఆకస్మికంగా పరుగు పెట్టాల్సిన అవసరం ఏమిటన్నదే ప్రశ్న. అమెరికాలో సూపర్ అధ్యక్షుడిగా పేరు తెచ్చుకున్న ఎలన్‌మస్క్ మన దేశంలో తన కార్లను అమ్ముకోవాలంటే దిగుమతి పన్ను తగ్గించాల్సిందే అని ఒత్తిడి తెస్తున్నాడు. అతగాడి కోసమే ట్రంప్ పన్నుల ప్రకటన అన్నది స్పష్టం. తగ్గిస్తే మన దేశంలోని టాటా, ఎంజి, మహింద్రలకు కోపం, లేకపోతే ట్రంప్‌కు ఆగ్రహం. ఎవరిని వదులుకోవాలన్నది ఇప్పుడు నరేంద్ర మోడీ ముందున్న ప్రశ్న. ఒకవేళ ఒత్తిడికి లొంగి కార్ల మీద పన్ను తగ్గించిన తరువాత మిగతావాటి సంగతేమిటని మెడపట్టుకు కూర్చుంటే..!తమపై వాణిజ్య యుద్ధం ప్రారంభించిన అమెరికా అధినేత డోనాల్డ్ ట్రంప్ మీద తగ్గేదేలే అంటున్నాయి దేశాలు. కెనడా, మెక్సికోలపై పన్ను విధింపులో ట్రంప్ పునరాలోచన చేయవచ్చన్న సూచనలు అమెరికా వాణిజ్య మంత్రి నుంచి వెలువడినప్పటికీ అది జరగలేదు. పన్ను పోరు ఎటువైపు దారితీస్తుందో, దాని పర్యవసానాలు ఏమిటో చర్చగా మారాయి. చైనా, కెనడా ప్రతి పన్ను ప్రకటన చేయగా మెక్సికో ఏక్షణంలోనైనా పోరులో పాల్గొనవచ్చని వార్త. చైనా మీద రెండు సార్లుగా పది శాతం చొప్పున పన్ను విధించగా మిగతా రెండు దేశాల మీద 25 శాతం ముందుగానే ప్రకటించిన సంగతి తెలిసిందే. సంవత్సరాల తరబడి మేమంటే నవ్వులాటగా మారింది, మా తడాఖా చూపుతాం అన్నాడు ట్రంప్. అక్రమంగా వలస వచ్చే వారిని కెనడా, మెక్సికో నిలువరించాయని, ఫెంటానిల్ రవాణాను నిలిపేందుకు మరింతగా చేయాల్సి ఉందని అంతకు ముందు అమెరికా వాణిజ్య మంత్రి హెూవార్డ్ లుట్‌నిక్ అన్నాడు.ట్రంప్ ప్రకటన వెలువడగానే ఈ నెల పది నుంచి అమల్లోకి వచ్చే విధంగా మంగళవారం నాడు పలు వస్తువులపై పది నుంచి 15 శాతం మేరకు చైనా అదనంగా ప్రతి పన్ను ప్రకటించింది. వాటిలో కోడి, పంది, గొడ్డు మాంసం, పలు వ్యవసాయ ఉత్పత్తులు ఉన్నాయి. తైవాన్‌కు ఆయుధాలను విక్రయించే 15 సంస్థలపై ఆంక్షలను విధించింది. మరో పదింటిని నమ్మకూడని వాటి జాబితాలో చేర్చింది. కెనడా ప్రధాని జస్టిన్ ట్రుడోవ్ కూడా ట్రంప్ ప్రకటన వెలువడగానే అదే రోజు అర్ధరాత్రి నుంచి 155 బిలియన్ డాలర్ల విలువగల అమెరికా వస్తువులపై 25 శాతం ప్రతి పన్ను విధించినట్లు ప్రకటించాడు. అమెరికా వెనక్కు తగ్గేంతవరకు అవి కొనసాగుతాయన్నాడు. అమెరికాలోని 30 రాష్ట్రాలకు సరఫరా చేస్తున్న విద్యుత్, చమురు సరఫరాలపై కూడా ఆంక్షలు విధించే అవకాశం ఉంది. దశలవారీగా ఇతర వస్తువులు, పది కోట్ల డాలర్ల ఎలన్ మస్క్ స్టార్‌లింక్ ఇంటర్నెట్ ఒప్పందంపై ఆంక్షలు ప్రకటించే దిశగా కెనడా ఉంది. మెక్సికో అధ్యక్షురాలు క్లాడియా షెయిన్‌బామ్ విలేకర్లతో మాట్లాడుతూ ట్రంప్ పన్నులను ఎదుర్కొనేందుకు తమ దగ్గర నాలుగు పథకాలు ఉన్నాయని, సహనం పాటిస్తున్నట్లు, ఆదివారం నాడు మెక్సికో సిటీలో జరిపే ఒక బహిరంగ సభలో వెల్లడిస్తామని చెప్పారు. అమెరికాతో ఎంతో అనుభవం ఉందని, వారి చర్య కొంత మేరకు యుద్ధం తప్ప మరొకటి కాదని పెట్టుబడిదారు వారెన్ బఫెట్ అన్నాడు.తొలిసారి అధికారానికి వచ్చినపుడు ట్రంప్ ప్రారంభించిన వాణిజ్య యుద్ధంతో 2018 నుంచి అమెరికా దిగుమతులపై ఆధారపడటాన్ని చైనా క్రమంగా తగ్గిస్తున్నది. స్వంతంగా ఉత్పత్తి లేదా ఇతర దేశాల నుంచి తెచ్చు కుంటున్నది. అంతకు ముందుతో పోలిస్తే 2023లో 20 శాతం తగ్గితే 2024లో 14 శాతం తగ్గించి 29.25 బిలియన్ డాలర్ల మేర వ్యవసాయ ఉత్పత్తులను దిగుమతి చేసుకుంది. అయినప్పటికీ అమెరికా రైతాంగానికి చైనా అతి పెద్ద మార్కెట్‌గా ఇప్పటికీ కొనసాగుతున్నది. అక్కడ పండే సోయాలో 2016లో 40 శాతం చైనాకు ఎగుమతి చేయగా గతేడాది 21 శాతానికి తగ్గాయి. మొక్కజొన్నల దిగుమతి 260 కోట్ల డాలర్ల నుంచి 2024లో 56 కోట్ల డాలర్లకు పడిపోయింది. కోళ్ల దాణాకు ఉపయోగించే వీటిని దేశీయంగా ఉత్పత్తి పెంచటం, కొంత మేరకు బ్రెజిల్ నుంచి దిగుమతి చేసుకుంటున్నది. అమెరికాలో కోడి కాళ్లు, పంది చెవులు, పందితలను తినరు, వాటిని 2021లో 411 కోట్ల డాలర్ల మేర దిగుమతి చేసుకోగా గతేడాది 254 కోట్లకు తగ్గించింది. జొన్నల దిగుమతి పెరిగింది. అమెరికా 2023లో మొత్తం 3.1 లక్షల కోట్ల డాలర్ల విలువగల వస్తువులు, వ్యవసాయ పంటలు ఆహారాన్ని దిగుమతి చేసుకోగా, ఇప్పుడు కూడా అంతే మొత్తం దిగుమతి చేసుకుంటే ట్రంప్ విధించిన పన్నుల భారం 43 శాతం మీద పడనుందని అంచనా. ఆ మేరకు అమెరికా వినియోగదారులపై దాదాపు ప్రతి రోజువారీ వస్తువుపై అదనపు భారం మోపినట్లే. అమెరికాలోని ఆటో పరిశ్రమ తీవ్ర సమస్యలను ఎదుర్కొనే అవకాశం కనిపిస్తోంది. సగానికి పైగా ఇంజన్లు, విడిభాగాలు కెనడా, మెక్సికోల నుంచి దిగుమతి చేసుకుంటున్నారు. వాటి మీద 25 శాతం పన్నులు అంటే ఒక్కో కారు ధర పన్నెండు వేల డాలర్లు పెరిగే అవకాశం ఉందని అంచనా. కాస్త బాధ ఉన్నప్పటికీ అమెరికాను అగ్రభాగాన నిలిపేందుకు ఆ మాత్రం మూల్యం చెల్లించాల్సిందే అని ట్రంప్ అన్నాడు.గతేడాది ఏప్రిల్ నుంచి ఈ ఏడాది జనవరి వరకు చూస్తే మన ఉక్కు దిగుమతులు రికార్డులను బద్దలు కొడితే ఎగుమతులు ఏడేళ్ల కనిష్టానికి పడిపోయాయి. ప్రపంచంలో ముడి ఇనుము ఉత్పత్తిలో రెండవ స్థానంలో ఉన్న మన దేశం అంతిమంగా తయారైన ఉక్కు ఉత్పత్తులను దిగుమతి చేసుకొనే దేశంగా నరేంద్ర మోడీ ఏలుబడిలో మారింది. దక్షిణ కొరియా, చైనా, జపాన్ నుంచి దిగుమతులు గణనీయంగా పెరిగాయి. మన మొత్తం దిగుమతుల్లో 78 శాతం ఈ దేశాల నుంచే జరుగుతున్నాయి.

# మూడో రోజుకు చేరిన నిరసనలు

**పట్టణ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో**

**మూడో రోజుకు చేరిన నిరసన దీక్షలు**

**స్వార్ధపర వర్గీకరణ వ్యతిరేక శక్తులకు,రాష్ట్ర ప్రభుత్వం తలవోగ్గివర్గీకరణ వ్యతిరేక నిర్ణయాలు...**

**పట్టణ అధ్యక్షులు చంత్రియాల నాగయ్య**

**హుజూర్ నగర్,అక్షిత ప్రతినిధి :**

ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చట్టం రూపం దాల్చే వరకు తెలంగాణలో గ్రూప్ 1 గ్రూప్,2 గ్రూప్ 3 ఉద్యోగ ఫలితాలను నియమాకాలను వెంటనే నిలుపుదలచేయాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు హుజుర్ నగర్ పట్టణ కేంద్రంలో ఎమ్మార్పీఎస్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నిరసన దీక్ష కార్యక్రమం చేపట్టడం జరిగింది ఈ నిరసన దీక్ష మూడో రోజుకు చేరుకున్నది.ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు చింత్రియాల నాగయ్య మాదిగ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణ ప్రక్రియ పూర్తి చేస్తామని చెబుతూనే మరోవైపు ఎస్సీ వర్గీకరణ జరగకుండా గ్రూప్1,గ్రూప్ 2,గ్రూప్3 ఉద్యోగ ఫలితాలను నియమాకాలను విడుదల చేస్తూ మాదిగ,మాదిగ ఉపకులాలకు తీరని అన్యాయం చేస్తున్నాడని తెలిపారు స్వార్ధపర వర్గీకరణ వ్యతిరేక శక్తులకు,రాష్ట్ర ప్రభుత్వం తలవోగ్గి వర్గీకరణ వ్యతిరేక నిర్ణయాలు తీసుకుంటున్నారని తెలిపారు.దానికి ప్రభుత్వం మాదిగల చేతుల్లో తగిన రాజకీయ మూల్యం తప్పదని,రాష్ట్ర ప్రభుత్వం వెంటనే వచ్చే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో వర్గీకరణ ప్రక్రియను శాస్త్రీయంగా న్యాయబద్ధంగా అన్ని ఉపకులాలకు సామాజిక న్యాయం జరిగే విధంగా వేగవంతం చేయాలని తెలిపారు.అప్పటిదాకా ఎలాంటి



ఉద్యోగ నియామకాలు చేపట్టారాదని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గల్ల వెంకటేశ్వర్లుమాదిగ , అంబేద్కర్ సంఘం అధ్యక్షులు మీసాల శరత్ బాబు మాదిగ,ఎంఎస్పి మండల అధ్యక్షులు గుండెపంగు బాబు మాదిగ,ఎమ్మార్పీఎస్ ప్రధాన కార్యదర్శి మంద నాగరాజు మాదిగ,కోశాధికారి సోమపంగు రవీంద్ర మాదిగ,పల్లె క్రాంతిమాదిగ, రెడపంగు రాజేష్ మాదిగ,మేరీగా గురవయ్యమాదిగ,మేరీగ సాయి మాదిగ,ఎమ్మార్పీఎస్,ఎంఎస్పి,అనుబంధ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్టేది ?

## దుండిగల్ పురపాలికలో అక్రమ నిర్మాణాల జోరు

**మేడ్చల్,అక్షిత బ్యూరో :**

దుండిగల్ పురపాలక లో యెదేచ్ఛగా అక్రమ నిర్మాణాలు టౌన్ ప్లానింగ్ విభాగం అధికారుల అండతో అక్రమనిర్మాణాలు జోరుగా సాగుతున్నాయి, విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి అనుమతులు ఒకలా తీసుకున్న నిర్మాణదారులు మరోలా సాగిస్తూ పురపాలక అధికారులకు సవాల్. విసురుతున్నారు, పురపాలక పరిధిలోని 10వ వార్డు టెక్





చూడడంలేదు.అదే వార్డులో గండిమైసమ్మ చౌరస్తా జీ నైన్ వీధిలో మూడు అంతస్తులకు మున్సిపల్ అనుమతులు పొందిన నిర్మాణదారుడు ఏకంగా ఐదు అంతస్తులు నిర్మిస్తుండడం పలు విమర్శలకు తావిస్తుంది, ముడుపులతో సరిపెడుతున్నట్లేనా.? మున్సిపల్ అధికారులు,సిబ్బంది అండతోనే జోరుగా అక్రమనిర్మాణాలు సాగిస్తున్నట్లు విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి...

### రెసిడెన్షియల్ అనుమతులు కమర్షియల్ నిర్మాణం...టి.పి.ఓ



మహీంద్రా ఎదురుగా ఉన్న ఓ నిర్మాణదారుడు సుమారు వెయ్యి గజాల స్థలంలో ఐదు ఫ్లోర్లకు మున్సిపల్ నుండి రెసిడెన్షియల్ అనుమతులు పొందాడు,మున్సిపల్ యాక్ట్ 2019 ప్రకారం మున్సిపల్ నుండి అనుమతులు పొందిన నిర్మాణదారుడు బిల్డింగ్ చుట్టూ కనీసం 2 మీటర్ల నుండి భవన నిర్మాణాన్ని బట్టి 5 మీటర్ల వరకు వదలాల్సి ఉంటుంది,టెక్ మహీంద్రా ఎదురుగా నిర్మిస్తున్న వెయ్యి గజాల నిర్మాణానికి చుట్టూ ఐదు మీటర్ల సెట్ బ్యాక్ వదలాల్సి ఉంటుంది సదరు నిర్మాణదారుడు నిబంధనలను ఉల్లంగిస్తూ సెట్ బ్యాక్ వదలకుండా అక్రమ నిర్మాణాన్ని కొనసాగిస్తూ మున్సిపల్ ఆదాయానికి గండికొడుతున్నా కాసులకు కక్కుర్తి పడుతున్న మున్సిపల్ అధికారులు కన్నెత్తి

### ఉన్నా లేనట్లే..?

దుండిగల్ పురపాలక కు పూర్తి స్థాయి టౌన్ ప్లానింగ్ అధికారి ఉన్నా వారంలో రెండు రోజులు మాత్రమే ఆఫీస్ కు వస్తుండడం,వచ్చిన రెండు రోజులు లో పెండింగ్ ఫైల్స్ క్లియరెన్స్ అంటూ ఆఫీస్ కే పరిమితం అవుతుండడంతో సిబ్బంది చెప్పింది వేదం చేసిందే చట్టం అన్నట్లుగా సాగుతుండడంతో అక్రమనిర్మాణాలు జోరుగా సాగుతున్నాయి,మున్సిపల్ కమిషనర్ సైతం అక్రమ నిర్మాణదారులకు పరోక్షంగా సహకరిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి..

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
జాతీయ దినపత్రిక

## ఆట



# టీమ్ ఇండియాపై సర్వత్రా ప్రశంసలు

## 25 ఏళ్ల నాటి పగకు ప్రతీకారం తీర్చుకున్న భారత్

## సీనియర్ల రాణింపుతో విమర్శకుల నోళ్లకు మూతలు

**అక్షిత ప్రతినిధి :**

దుబాయ్ వేదికగా జరిగిన ఇండియా వర్సెస్ న్యూజిలాండ్ ఫైనల్ పోరులో కివీస్ జట్టును మట్టి కరిపించి ఛాంపియన్స్ ట్రోఫీను మూడోసారి ముద్దాడింది టీమ్ ఇండియా. లీగ్ దశ నుంచి నాకౌట్ వరకు ఒక్క మ్యాచ్ ఓడిపోకుండా కప్ గెల్చుకుంది. 25 ఏళ్ల నాటి పగకు ప్రతీకారం తీర్చుకున్న టీమ్ ఇండియాను నిశితంగా గమనిస్తే ఓ అరుదైన ఫీట్ సాధించిందని చెప్పాలి. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025 చేజిక్కించుకున్న టీమ్ ఇండియాలో చాలా ప్రత్యేకతలు ఉన్నాయి. వయసు మళ్లింది..ఇక రిటైర్మెంట్ అవసరమనే ట్రోలింగ్‌కు చెక్ చెప్పడమే కాకుండా ఆ సీనియర్లే మ్యాచ్‌ను గెలిపించారు. టోర్నీ మొత్తం బౌలర్లతో ఆధిపత్యంగా సాగింది. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, కేఎల్ రాహుల్ ఫామ్‌లో రావడమే కాకుండా ముగ్గురూ మూడు నాలుగు సందర్భాల్లో జట్టును ఆదుకున్నారు. ఎంతైనా సీనియార్టీ పనిచేస్తుందని రుజువు చేశారు. అందరి నోళ్లకు మూతలు వేశారు. ఇదంతా ఓ ఎత్తైతే టోర్నీలో ఏ ఇతర జట్టుకు లేని ప్రత్యేకత టీమ్ ఇండియాలో ఉంది. అదే ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.



ఛాంపియన్స్ ట్రోఫీ 2025 కైవసం చేసుకున్న టీమ్ ఇండియాలో కొన్ని ప్రత్యేకతలున్నాయి. టీమ్ ఇండియా ప్లేయింగ్ 11లో 10 మంది ఆటగాళ్ల వయస్సు 30 ఏళ్లు దాటి ఉంది. ఐసీసీ టోర్నమెంట్ గెలిచిన ఓల్డ్ టీమ్‌గా భారత జట్టు నిలిచిందని చెప్పవచ్చు. ఎందుకంటే మరే ఇతర జట్టులోనూ ఇంతమంది 30 ఏళ్ల వయస్సు దాటినవాళ్లు లేరు. టీమ్ ఇండియా తరపున ఆడిన ప్లేయింగ్ 11లో పది మంది వయస్సు మూడు పదులు దాటి ఉండటం విశేషం. ఒక్క శుభమన్ గిల్ ఒక్కడే 27 ఏళ్ల వయస్సు కలిగినవాడు. మరో 23 ఏళ్ల హర్షిత్ రాణా ఉన్నాడు కానీ మొదటి మ్యాచ్ తరువాత అతను 33 ఏళ్ల వరుణ్ చక్రవర్తితో రీప్లేస్ అయ్యాడు. ఇక ఈ టోర్నీకు ఎంపికై ఒక్క మ్యాచ్ ఆడని 30 ఏళ్ల వయస్సులోబడి ఉన్నవారిలో రిషభ్ పంత్ , అర్షదీప్ సింగ్, వాషింగ్టన్ సుందర్ ఉన్నారు. వీరిలో రిషభ్ పంత్ వయస్సు 27 , అర్షదీప్ సింగ్ 26 ఏళ్లు కాగా, వాషింగ్టన్ సుందర్ వయస్సు 25 ఏళ్లు. కానీ ఈ ముగ్గురు ఈ టోర్నీలో ఒక్క మ్యాచ్ ఆడలేదు. ప్లేయింగ్ 11లో ఏకంగా 10 మంది 30 ఏళ్ల వయస్సు దాటినవాళ్లు కావడం గమనార్హం. 30 ఏళ్లు దాటిన ఇంతమంది కలిగిన జట్టు ఐసీసీ టోర్నీ గెలవడం కూడా ఇదే తొలిసారి కావచ్చు. వయస్సు చెప్పుకోడానికే కానీ ఆటకు కాదని నిరూపించారు. అందుకే ఛాంపియన్స్ ట్రోఫీ 2025 గెల్చుకుని ఛాంపియన్స్ అయ్యారు. మూడు పదుల వయస్సు దాటినా వాడి తగ్గలేదని నిరూపించారు.





# రాహుల్‌కు ఢిల్లీ క్యాపిటల్స్ కెప్టెన్సీ ఆఫర్

## నో చెప్పిన కేఎల్ రాహుల్

**అక్షిత ప్రతినిధి :**

ఛాంపియన్స్ ట్రోఫీ నుంచి తిరిగి వచ్చిన తర్వాత కెఎల్ రాహుల్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. కెప్టెన్సీకి నో చెప్పాడు. కెఎల్ రాహుల్ తీసుకున్న ఈ నిర్ణయం ఐపీఎల్ కెప్టెన్సీకి సంబంధించినది. ఐపీఎల్ 2025లో ఢిల్లీ క్యాపిటల్స్‌కు కెప్టెన్ ఆఫర్‌ను రాహుల్ తిరస్కరించాడు. ఢిల్లీ క్యాపిటల్స్ ఫ్రాంచైజీ రాహుల్‌కు కెప్టెన్సీని ఆఫర్ చేసిందని, దానిని అతను అంగీకరించలేదని నివేదిక పేర్కొంది. కెఎల్ రాహుల్ కెప్టెన్సీ ఆఫర్‌ను తిరస్కరించాడు. ఆటగాడిగా జట్టుకు మరింత సహకారం అందించాలనుకుంటున్నానని చెప్పాడు. కెఎల్ రాహుల్ జట్టు కెప్టెన్సీకి నిరాకరించిన తర్వాత, ఇప్పుడు అక్షర్ పటేల్ ఢిల్లీ ఫ్రాంచైజీకి నాయకత్వం వహించవచ్చని వార్తలు వస్తున్నాయి. ఎందుకంటే కెప్టెన్సీ ఈ రెండు పేర్ల మధ్యే జరిగింది. ఐపీఎల్ 2025 మెగా వేలంలో ఢిల్లీ క్యాపిటల్స్ రూ.14 కోట్లకు బిడ్డింగ్ చేసి కేఎల్ రాహుల్‌ను కొనుగోలు చేసింది. రాహుల్‌కు గతంలో ఐపీఎల్‌లో కెప్టెన్‌గా పనిచేసిన అనుభవం ఉంది. 2020-21లో పంజాబ్ కింగ్స్‌కు కెప్టెన్‌గా, 2022 నుండి 2024 వరకు లక్నో సూపర్ జెయింట్స్‌కు కెప్టెన్‌గా ఉన్నాడు. అతను ఢిల్లీలో చేరినప్పుడు కెప్టెన్సీ రేసులో అతడి పేరు ముందంజలో ఉంది. ఇప్పుడు రాహుల్ ఆటగాడిగా మాత్రమే ఆడాలనుకుంటున్నట్లు మీడియా నివేదికలు పేర్కొన్నాయి. రాహుల్ తీసుకున్న ఈ నిర్ణయం ఢిల్లీకి కూడా పని చేస్తుంది. ఐపీఎల్‌లో అత్యంత స్థిరంగా రాణిస్తున్న ఆటగాళ్లలో రాహుల్ ఒకరు. 2018 నుండి 2024 వరకు ఆడిన 7 ఐపీఎల్ సీజన్లలో 6 లో తను 500 లేదా అంతకంటే ఎక్కువ పరుగులు చేశాడు. రాహుల్ కెప్టెన్ కాకపోతే అక్షర్ కెప్టెన్ కావడం ఖాయం. కానీ సమస్య ఏమిటంటే రాహుల్ లాగా అతనికి ఐపీఎల్‌లో కెప్టెన్సీ అనుభవం పెద్దగా లేదు. ఆటగాడిగా అతను బ్యాటింగ్, బౌలింగ్ రెండింటితోనూ చాలాసార్లు తనను తాను నిరూపించుకున్నారు. కానీ అతను ఇంకా కెప్టెన్‌గా తనను తాను నిరూపించుకోవాల్సి ఉంది. బహుశా ఢిల్లీ క్యాపిటల్స్ అతనికి ఆ అవకాశం ఇస్తుందేమో చూడాలి.

# గుర్‌గ్రామ్‌లో లగ్జరీ ఇండ్లకు ఫుల్లు డిమాండ్..

## హైదరాబాద్‌లో భారీగా తగ్గిన ఇండ్ల సేల్స్.

**అక్షిత ప్రతినిధి :**

ఇన్‌పుట్ కాస్ట్ వ్యయంతోపాటు ఇండ్ల ధరలు పెరిగినా సొంతింటి కల సాకారం కోసం ముందుకు వచ్చే వారే ఎక్కువ అవుతున్నారు. 2023తో పోలిస్తే 2024లో దేశంలోని తొమ్మిది ప్రధాన నగరాల పరిధిలో ఇండ్ల విక్రయాలు 12 శాతం పెరిగి రూ.6.73 లక్షల కోట్లకు చేరుకున్నాయని రియల్ ఎస్టేట్ డేటా అనలిటిక్స్ సంస్థ ప్రాప్‌ఈక్విటీ వెల్లడించింది. ప్రత్యేకంచి లగ్జరీ ఇండ్లకు డిమాండ్ పెరిగిందని పేర్కొంది. 2023లో రూ.6,00,143 కోట్ల విలువైన ఇండ్ల విక్రయాలు జరిగితే, 2024లో రూ.6.73 లక్షల కోట్లకు చేరుకున్నది. దేశ రాజధాని ప్రాంతం (ఎన్‌సీఆర్) పరిధిలోని గుర్‌గ్రామ్ పరిధిలో 2023లో రూ.64,314 కోట్ల ఇండ్ల విక్రయాలు జరిగితే, 2024లో రూ.1,06,739 కోట్ల విలువైన ఇండ్ల విక్రయాలు నమోదయ్యాయి.గుర్‌గ్రామ్ పరిధిలో డీఎల్‌ఎఫ్, సిగ్నేచర్ గ్లోబల్, గోద్రేజ్ ప్రాపర్టీస్, ఎం3ఎం ఇండియాతోపాటు స్మార్ట్ వరల్డ్ డెవలపర్స్, ఎలన్‌గ్రూప్, ఏటీఎస్ గ్రూప్, కృషుమి కార్పొరేషన్ తదితర సంస్థలు అత్యధికంగా ఇండ్లు విక్రయించాయి. ఓవరాల్‌గా ఢిల్లీతోపాటు దేశ రాజధాని (ఎన్‌సీఆర్) పరిధిలో 2023లో ఇండ్ల విక్రయాలు 63 శాతం వృద్ధి చెందాయి.

2023లో రూ.94,143 కోట్ల విలువైన ఇండ్ల విక్రయాలు జరిగితే, 2024లో రూ.1,53,000 కోట్లకు చేరాయని ప్రాప్‌ఈక్విటీ వెల్లడించింది. ఢిల్లీ-ఎన్‌సీఆర్ పరిధిలో సగటున ఎస్‌ఎఫ్‌టీ ధర రూ.12,469 పెరిగింది.ప్రాప్‌ఈక్విటీ ఫౌండర్ అండ్ సీఈఓ సమీర్ జాసుజా మాట్లాడుతూ.. 'ఢిల్లీ-ఎన్‌సీఆర్ పరిధిలో ధృడంగా మౌలిక వసతుల అభివృద్ధి, కార్పొరేట్ సంస్థల ప్రాతినిధ్యం పెరుగుదలతో పుష్కల ఉపాధి అవకాశాలు లభించడంతో ఆఫీస్ లీజింగ్‌కు ఆధిపత్యం పెరిగింది'అని చెప్పారు. ఢిల్లీలో కొత్త ప్రభుత్వం ఏర్పాటు కావడంతో రియల్ ఎస్టేట్ రంగం మరింత పెరుగుదలకు అవకాశం ఉందన్నారు.మహారాష్ట్ర రాజధాని ముంబైలో 2023తో పోలిస్తే గతేడాది (2024)లో ఇండ్ల విక్రయాలు 13శాతం వృద్ధి చెందాయి. 2023లో రూ.1.24 లక్షల కోట్ల విలువైన ఇండ్ల విక్రయాలు జరిగితే, 2024లో రూ.1.38 లక్షల కోట్ల విలువైన ఇండ్లు అమ్ముడుపోయాయి. ఠాణెలో ఆరు శాతం ఇండ్ల విక్రయాలు పెరిగాయి. 2023లో రూ.53 వేల కోట్ల ఇండ్ల అమ్మకాలు జరిగితే, 2024లో రూ.56 వేల కోట్లకు చేరాయి. పుణెలో ఒకశాతం సేల్స్ పతనం అయ్యాయి. నేవీ ముంబైలో ఇండ్ల విక్రయాలు 2023తో పోలిస్తే గతేడాది 32 శాతం వృద్ధి చెందాయి. 2024లో రూ.19 వేల కోట్ల విలువైన అమ్మకాలు రికార్డయితే గతేడాది రూ.25 వేల కోట్లకు దూసుకెళ్లాయి.తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో ఇండ్ల విక్రయాలు తగ్గుముఖం పట్టాయి. 2023లో రూ.1.28 లక్షల కోట్ల విలువైన ఇండ్లు అమ్ముడైతే గతేడాది రూ.1.05లక్షల కోట్లకు పడిపోయాయి. కర్ణాటక రాష్ట్ర రాజధాని బెంగళూరులో 2023తో పోలిస్తే ఇండ్ల సేల్స్ 13 శాతం వృద్ధి చెందాయి. 2023లో రూ.75 వేల కోట్ల విలువైన ఇండ్ల విక్రయాలు జరిగితే, 2024లో రూ.85,000 కోట్లకు చేరాయి. తమిళనాడు రాష్ట్ర రాజధాని చెన్నైలో ఐదు శాతం ఇండ్ల అమ్మకాలు పుంజుకున్నాయి. 2023లో రూ.19 వేల కోట్ల విక్రయాలు నమోదైతే గతేడాది రూ.20 వేల కోట్ల విలువైన ఇండ్ల సేల్స్ రికార్డయ్యాయి.



www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
జాతీయ దినపత్రిక

## బిజినెస్..

# ఇండస్‌ఇండ్ లెక్కల్లో 2,100 కోట్లు తేడా

## డెరివేటివ్ పోర్ట్‌ఫోలియోలో బయటపడ్డ వైనం

## ఒక్కరోజే 27 శాతానికిపైగా పడిపోయిన బ్యాంక్ షేర్ విలువ

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

దేశంలోని టాప్-5 ప్రైవేట్ రంగ బ్యాంకుల్లో ఒకటైన ఇండస్‌ఇండ్ బ్యాంక్ లెక్కల్లో ఏకంగా రూ.2,100 కోట్ల తేడా బయటపడింది. గత ఏడాది డిసెంబర్ నాటికున్న బ్యాంక్ నికర విలువలో ఇది దాదాపు 2.35 శాతానికి సమానం కావడం గమనార్హం. కాగా, డెరివేటివ్ పోర్ట్‌ఫోలియోలో ఈ వ్యత్యాసాన్ని బ్యాంక్ గుర్తించింది. నిరుడు సెప్టెంబర్, అక్టోబర్ అకౌంటింగ్‌లో తప్పుల్ని కనుగొన్నామని, గత వారమే ఈ విషయాన్ని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ)కు ప్రాథమికంగా తెలియపర్చామని బ్యాంక్ సీఈవో, ఎండీ సుమంత్ కత్‌పాలియా తాజాగా తెలిపారు. అయితే బ్యాంక్ లాభాలు, మూలధనం దృష్ట్యా సదరు రూ.2,100 కోట్లను సర్దుబాటు చేసుకునే సామర్థ్యం తమకున్నదని చెప్పినా.. స్టాక్ మార్కెట్లలో మదుపరుల భయాలను అడ్డుకోలేకపోయారు. మంగళవారం ట్రేడింగ్‌లో అటు బాంబే స్టాక్ ఎక్స్‌ఛేంజ్ (బీఎస్‌ఈ), ఇటు నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్‌ఎస్‌ఈ)ల్లో 27 శాతానికిపైగా ఇండస్‌ఇండ్ బ్యాంక్ షేర్ విలువ దిగజారింది. బీఎస్‌ఈలో 27.17 శాతం కోల్పోయి రూ.655.95 వద్ద ముగియగా, ఒకానొక దశలో 52 వారాల కనిష్ఠాన్ని తాకుతూ రూ.649కి పతనమైంది. ఎన్‌ఎస్‌ఈలోనూ 27.06 శాతం నష్టపోయి రూ.656.80 వద్ద నిలిచింది. నిజానికి సోమవారమే ఈ సమాచారం స్టాక్ ఎక్స్ఛేంజీలకు తెలియపర్చగా.. లెక్కల్లో అసలు తేడా ఎంతన్నది వచ్చే నెల్లోగానీ తెలియకుండా ఉన్నది. ఓ బయటి ఏజెన్సీతో బ్యాంక్ విచారణ జరిపిస్తున్నది.

# రైతులను ఇబ్బంది పెట్టడం సరికాదు

ప్రభుత్వం విడుదల చేసిన రుణమాఫీ పైసలను రైతులకు ఇవ్వకుండా బ్యాంకుల వారు ఇబ్బంది పెట్టడం సరికాదు.

గరిడేపల్లి సిపిఐ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు.




**హుజుర్ నగర్,అక్షిత ప్రతినిధి :**

నాలుగో విడత రుణమాఫీ పైసలను ప్రభుత్వం విడుదల చేసి నెలలు గడుస్తున్నా తెలంగాణ గ్రామీణ బ్యాంక్ వారు నేటికీ రైతులకు ఇవ్వకుండా ఇబ్బంది పెట్టటం సరికాదని,రైతుల ఖాతాలలో జమ అయిన రుణమాఫీ పైసలను వెంటనే రైతులకు ఇవ్వాలని గరిడేపల్లి తెలంగాణ గ్రామీణ బ్యాంక్ వారిని సిపిఐ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. బ్యాంక్ ఖాతాలలో జమ అయిన రుణమాఫీ పైసలను రైతులకు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సిపిఐ మండల కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఎదుట ధర్నా చేసినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం ఒకరి ఋణం మాఫీ చేసి ఒకరిది చేయక రైతులు అయోమయం లో, గందరగోళం లో ఉంటే, ఐ యఫ్ సి కోడ్ మార్పు పేరుతో, ప్రభుత్వం పైసలు జమచేసి నెలలు గడుస్తున్నా ఇవ్వకుండా ఇబ్బంది పెట్టటం సరికాదని, ఆ పైసల కోసం రైతులు చెప్పులు అరిగేలా బ్యాంకు వారు తిప్పుకోవడం ఏ విదంగా న్యాయం కాదని ఆయన అన్నారు. రైతుల ఖాతాలలో జమ అయిన పైసలను వెంటనే రైతులకు చెల్లించి వారికి బ్యాంక్ వారు ఆర్థిక తోడ్పాటును అందించాలని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ వారిని కోరారు.ఈ కార్యక్రమం లో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు త్రిపురం సుధాకర్ రెడ్డి,సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు కడియాల అప్పయ్య, యడ్ల అంజిరెడ్డి, కుందూరు వెంకటరెడ్డి, ప్రతాని సైదులు,పోకల ఆంజనేయులు,షైక్ నబిసాహెబ్,ఏ ఐ వై ఎఫ్ మండల కార్యదర్శి మెండే లింగరాజు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఎద్దుల పందెములను ప్రారంభించిన చింతలపాలెం ఎస్సై -నర్రా అంతిరెడ్డి

**చింతలపాలెం అక్షిత ప్రతినిధి**

సూర్యాపేట జిల్లా చింతలపాలెం మండల కేంద్రం దొండపాడు గ్రామంలో బుధవారం రోజున జరుగుచున్న శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ అమ్మవారి తిరునాళ్ల మహోత్సవ కార్యక్రమం లో భాగంగా ఎద్దుల బండ లాగుట పందాలను చింతలపాలెం ఎస్సై అంతిరెడ్డి ప్రారంభించడం జరిగింది.మాట్లాడుతూ జాతరలో ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అందరూ సంతోషంగా జరుపుకోవాలని,మద్యం అతిగా సేవించి వాహనాలు నడప రాదని,ప్రతి ఒక్కరికి అమ్మవారి దీవెనలు ఉండాలని తెలియజేయడం జరిగింది.వీరి తో పాటు చింతలపాలెం మండల పార్టీ అధ్యక్షులు నరాల కొండారెడ్డి, చింతలపాలెం మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చిలకల శ్రీనివాసరెడ్డి, జువారి సిమెంట్స్ హెచ్ఆర్ హెడ్ పాటిల్, సీనియర్ మేనేజర్ పిల్లి, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపిరెడ్డి, పుల్లారెడ్డి, నరాల వెంకటరెడ్డి,శాగంరెడ్డి గోపాల్ రెడ్డి కోదాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బాలిరెడ్డి, దొండపాడు సొసైటీ చైర్మన్ కలగట్ల కోటిరెడ్డి, కొండా శ్రీనివాసరెడ్డి,గోపిరెడ్డి. శ్రీనివాస్ రెడ్డి,వీరంరెడ్డి.కోటిరెడ్డి,అయితగాని చిన్న శంబయ, సోమిరెడ్డి వీరారెడ్డి,చింతలపాలెం సోషల్ మీడియా కన్వీనర్ కార్తీక్ యాదవ్,బా రెడ్డి రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

**రాయపోలు మేజర్ న్యూస్:**



విద్యార్థులు స్వయం అనుభవం ద్వారా ఎంతో నైపుణ్యం సాధిస్తారని ఒక్కరోజు ఉపాధ్యాయులుగా మారి మిగతా విద్యార్థులకు పాఠాలు బోధించారు రాయపోల్ మండలం కొత్తపల్లి అప్పర్ ప్రైమరీ స్కూల్లో పాఠశాల స్వయం పరిపాలన దినోత్సవం ప్రధాన ఉపాధ్యాయులు నాగరాజు ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ ప్రతిరోజు ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలను వింటూ విద్యార్థులు పాఠ్యాంశాలపై దృష్టి సాధించారు కాగా ఒక రోజు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయ బాధ్యతలను స్వీకరించడంతో విద్యార్థులు ఎంతో సంతోషం వ్యక్తం చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా కె ప్రధానోపాధ్యాయులుగా వర్షిత సహస్ర మండల విద్యాధికారిగా భానుప్రియ ఉపాధ్యాయులు రమ్య ప్రాశస్విత నవ్య పల్లవి సాయికుమార్ ఉపాధ్యాయులుగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వంశీకృష్ణ, మల్లికార్జున, రమేష్ మంజుల శృతి విద్యార్థులు పాల్గొన్నారు.

# లక్ష అప్పర్ ప్రైమరీ స్కూల్ లో ఉచిత వైద్య శిబిరం

**డిండి / అక్షిత ప్రతినిధి :**

ప్రగ్మా,లాలిత్యం ప్రైవేట్ హాస్పిటల్స్ వనస్థలిపురం హైదరాబాద్ వారి సౌజన్యంతో నల్లగొండ జిల్లా డిండి మండల కేంద్రంలోని లక్ష్య అప్పర్ ప్రైమరీ స్కూల్ నందు బుధవారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి విద్యార్థులకు వైద్య పరీక్షలు చేశారు.పాఠశాలలోని బాల,బాలికలకు వైద్య పరీక్షలు చేసి,అవసరమైన వారికి మందులు రాసి ఇచ్చారు.ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ విద్యార్థులు తమతో పాటు పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రతినిత్యం పౌష్టికాహారాన్ని తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో హాస్పిటల్స్ (జిఎం) కొండోజు శ్రీనివాసాచారి,చిల్డ్రన్స్ స్పెషలిస్ట్ అన్వేష్,సంతోష్ చారి,మార్కెటింగ్ మేనేజర్ నవీన్ చారి,క్యాంపు కోఆర్డినేటర్ డి.మహేష్ గౌడ్,నర్సులు,పాఠశాల ప్రిన్సిపాల్ సుభాష్,విద్యార్థుల తల్లిదండ్రులు తవిటి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.




# పంటలు ఎండిపోవద్దు







## చివరి భూములకు నీరందించాలి కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

ప్రస్తుతం సాగులో ఉన్న పంటలు ఎండిపోకుండా ఆయకట్టు చివరి భూముల వరకుసాగునీరు అందించేందుకు జిల్లా యంత్రాంగం తీసుకుంటున్న చర్యలకు రైతులు సహకరించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు. ఇందుకుగాను రైతులు కాలువలకు గండ్లు కొట్టడం, నీరు మళ్లించుకోవడం వంటివి చేయవద్దని, వారి పరిధిలో ఉన్న ఫీడర్ ఛానళ్లు, సబ్ మైనర్లను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకున్నట్లయితే సాగునీరు సులభంగా వస్తుందని, అలాగే వచ్చే సీజన్ కు నీరు సులభంగా అందుతుందని అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ గుర్రంపోడు, కనగల్ మండలాల పరిధిలో డి-25 కెనాల్ ను తనిఖీ చేశారు .ఈ కాల్వ కింద కాల్వ చివరి భూముల వరకు సాగునీరు అందుతున్నది లేనిది పరిశీలించారు. గుర్రంపల్లి క్రాస్ రోడ్డు వద్ద ,అలాగే మారేపల్లి వరకు కాలువను తిరిగి పరిశీలించిన తర్వాత ఆమె మాట్లాడుతూ అక్కంపల్లి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నుండి ఈరోజు ఎక్కువ నీటిని విడుదల చేసినందున రాత్రి లోపు ఈ కాలువ చివరి వరకు సాగునీరు వచ్చే అవకాశం ఉందని, వచ్చే నీళ్లన్నింటిని జాగ్రత్తగా వాడుకోవాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా కాలువలు,సబ్ మైనర్లలో చెట్లు, పిచ్చి మొక్కలు వంటివి లేకుండా శుభ్రంగా ఉంచుకోవాలని, వచ్చే సీజన్ కు ఇది బాగా ఉపయోగపడుతుందని తెలిపారు .ఇరిగేషన్, రెవెన్యూ, వ్యవసాయ,పోలీస్, తదితర శాఖల అధికారులు సైతం వచ్చే నీటిని బాధ్యతగా ఆయకట్టు చివరి భూముల వరకు అందించేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రాజెక్టుల చీఫ్ ఇంజనీర్ అజయ్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నెహ్రూ,డీ ఈ లు, ఏఈ లు, తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

# క్రీడాకారులకు ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో టీషర్ట్స్ పంపిణీ




**రాయపర్తి అక్షిత ప్రతినిధి**

మొట్టమొదటి తెలంగాణ రాష్ట్ర స్థాయి పురుషులు, మహిళల సిట్టింగ్ వాలీబాల్ ఛాంపియన్ షిప్ 2025 ను పారా వాలీబాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 10, 11వ తేదీలలో గచ్చిబౌలి స్టేడియం లో నిర్వహించారు. ఈ క్రీడలను అసోసియేషన్ అధ్యక్షులు పిసిఐ కార్యనిర్వాహక సభ్యులు సింగారపు బాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ క్రీడలకు రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి 200 మంది పారా వాలీబాల్ క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ క్రీడలలో వరంగల్ జిల్లా టీం అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మొదటి స్థానంలో నిలిచారు. ఈ క్రీడోత్సవాల ముగింపు సందర్భంగా ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని 200 మంది పారా వాలీబాల్ క్రీడాకారులకు టీ షర్టులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు సందీ దేవేందర్ రెడ్డి, కిరణ్ సాయి తదితరులు పాల్గొన్నారు.

# మెహర్ నగర్ గ్రామానికి బ్రిడ్జి నిర్మించాలి

## సిపిఎం డిమాండ్ సిపిఎం మండల కార్యదర్శి కోటా రామచంద్రారెడ్డి

**భూదాన్ పోచంపల్లి, అక్షిత ప్రతినిధి:**

భూదాన్ పోచంపల్లి మండల పరిధిలోని మెహర్ నగర్ నుండి పోచంపల్లికి వచ్చే దారిలో బ్రిడ్జి నిర్మాణాన్ని చేపట్టాలని అదేవిధంగా గ్రామానికి బస్సు సౌకర్యాన్ని కల్పించాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు బుధవారం రోజున సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పోరుబాట కార్యక్రమాన్ని మెహర్ నగర్ గ్రామంలో నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో అకాల వర్షాల కారణంగా నీటి ప్రవాహం ఎక్కువగా రావడం వల్ల రోడ్డు మొత్తం కొట్టుకుపోయే గ్రామానికి వెళ్లేందుకు వీలు లేకుండా మూసివంతం వద్ద రోడ్డు మొత్తం కొట్టుకుపోయిందని గ్రామా ప్రజలకు వెళ్లేందుకు చిన్నేరు మీదుగా గ్రామానికి వెళ్లేందుకు వీలులేదని దానివల్ల గ్రామ ప్రజలు అనేక ఇబ్బందులు పడుతూ సుమారు పది కిలోమీటర్లు తిరిగి గ్రామానికి వెళ్ళవలసి వస్తుందని గ్రామ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా వంతెన నిర్మాణాన్ని వెంటనే చేపట్టాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేయగా తాత్కాలికమ్మతుల కోసం మట్టిని పోసి గత ప్రభుత్వం చేతులు దులుపుకున్నటువంటి పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికీ వర్షం వస్తే నీటి ప్రవాహం ఎక్కువైతే గ్రామానికి వెళ్లకుండా ఇబ్బంది జరుగుతుందని ఒక గ్రామానికి వెళ్లాలంటే 10 కిలోమీటర్లు తిరిగి వెళ్ళవలసి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు వెంటనే ప్రభుత్వం స్పందించి గ్రామ ప్రజలకు ఎలాంటి ఇబ్బంది జరగకుండా జలాల్పురం గ్రామం నుండి మహానటి గ్రామం వరకు రోడ్డు మరమ్మత్తులు చేపట్టి వంతెన నిర్మాణాన్ని చేయాలని వారు డిమాండ్ చేశారు కనీసం మండల కేంద్రానికి విద్యను అభ్యసించిన కోసం వచ్చే విద్యార్థులకు కనీస మౌలిక సదుపాయం అయినటువంటి బస్సు సౌకర్యం లేక ఆ గ్రామం నుండి పోచంపల్లి మండల కేంద్రానికి వచ్చే విద్యను అభ్యసించడం జరుగుతుందని ఆవేదన వ్యక్తం హైదరాబాద్కు కూత వేటి దూరంలో ఉన్న ప్రాంతం పోచంపల్లి ప్రాంతం కనీసం ఆ గ్రామం నుండి నిత్యం విద్యను పోషించడం కోసం ఉపాధి కోసం అనేకమంది గ్రామస్తులు హైదరాబాద్కు ఉపాధి కోసం వెళ్లడం జరుగుతుంది వారికి కనీస బస్సు సౌకర్యం లేకపోవడం వల్ల అనేక ఇబ్బందులు పడుతూ నడుచుకుంటూ వచ్చి వేరే గ్రామంలో బస్సు కు వెళ్లవలసి వస్తుంది. అందుకే సంబంధిత అధికారులు స్పందించి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని సిపిఎం పార్టీగా డిమాండ్ చేస్తున్నామని వారు హెచ్చరించారు వెంటనే గ్రామానికి బ్రిడ్జి నిర్మాణాన్ని బస్సు సౌకర్యాన్ని కల్పించకపోతే గ్రామ ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు .ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శివర్గ సభ్యులు మంచాల మధు, శాఖ కార్యదర్శి కోటా అశోక్, నాయకులు కోట రమేషు, బుగ్గ లక్ష్మయ్య, వడ్డే పల్లి యాదగిరి, కోట బిక్షపతి, భూపాలు, నరసింహ, రాములు రైతులు పాల్గొన్నారు.



# ఖమ్మం లో మొనెస్టర్ బీస్ట్ యూనిసెక్స్ జిమ్ ప్రారంభించిన తుమ్మల యుగంధర్

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**



ఖమ్మం నగరం 35 వ డివిజన్ మోతి నగర్ లో మొనెస్టర్ బీస్ట్ యూనిసెక్స్ జిమ్ మంత్రి తుమ్మల తనయుడు కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు డాక్టర్ తుమ్మల యుగంధర్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నేటి కాలంలో వ్యాయామం తప్పనిసరి అయినదని ప్రతి ఒక్కరు ఆరోగ్యం కోసం వ్యాయామాలు చేయాల్సిన ఆవశ్యకత ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో నిర్వాహకులు ట్రైనర్ కం న్యూట్రిషన్ష్ మాణిక్యాల ప్రవల్లిక ఉదయ్ నాయుడు కాంగ్రెస్ పార్టీ నాయకులు మాదూరి సైదారావు మహమ్మద్ ఆశ్రీఫ్ తదితరులు నాయకులు పాల్గొన్నారు.

# ఆకృతి కన్స్ట్రక్షన్ పై చట్టపరంగా చర్యలు తీసుకోమని హైకోర్టు ఉత్తర్వులు...

**ఒకవేళ అధికారులు నాలుగు వారాల్లో**

**చర్యలు తీసుకోకుంటే మళ్లీ..**

**హైకోర్టును ఆశ్రయిస్తానని పేర్కొన్నారు.ఆకుల సతీష్..**

**మేడ్చల్, అక్షిత బ్యూరో : కుత్బుల్లాపూర్ నియోజక వర్గం**

నిజాంపేట్ కార్పొరేషన్ బాచుపల్లి నందు ఏ నెంబర్ 453 ఆకృతి కన్స్ట్రక్షన్ నిర్మాణం అనుమతులు తీసుకున్నప్పుడు అప్రోచ్ రోడ్ ప్రభుత్వ భూమి454 ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొని అప్రోచ్ రోడ్డుగా చూపించుకొని మరియు తూము ఆక్రమణ పై మొదట్లో






నుండి మా పోరాటం చేసినా కూడా బిఅర్ ఎస్ పార్టీ అధికారంలో ఉండడంతో చర్యలు తీసుకోకుండా అడ్డుకోవడమే మరియు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినాక అప్రోచ్ రోడ్డు కోసం ప్రభుత్వ స్థలాన్ని కేటాయించమని బిల్డర్ అడగడంతో ప్రభుత్వ అధికారులు వారికి అనుకూలంగా రిపోర్ట్ రాయడంపై హైకోర్టుని ఆశ్రయించి, కేసు వేయగా. డబ్ల్యూ పి 6783/2025 హైకోర్టు తీర్పునిస్తూ మా ఫిర్యాదు మేరకు నాలుగు వారాల్లో చట్టపరంగా చర్యలు తీసుకోవాలని నిజాంపేట్ మున్సిపల్ కమిషనర్ బాచుపల్లి ఎమ్మార్వో కి ఉత్తర్వులు ఇస్తు, అవసరమైతే పిటిషనర్ హైడ్రాను సంప్రదించి ఫిర్యాదు చేసి చట్టపరంగా చర్యలు తీసుకునే వెసులుబాటును కల్పిస్తూ తీర్పు ఇవ్వడం ద్వారా ఇప్పటికైనా బిఅర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు చెందినఆకృతి కన్స్ట్రక్షన్ అప్రోచ్ రోడ్ లేదని మరియు ప్రభుత్వ భూమి ఆక్రమించుకొని అక్రమ అనుమతులు నిర్మాణం పై ఇప్పటికైనా చర్యలు తీసుకోవాలని ఆకుల సతీష్ కోరడమే కాకుండా ఒకవేళ అధికారులు నాలుగు వారాల్లో చర్యలు తీసుకోకుంటే మళ్లీ హైకోర్టును ఆశ్రయిస్తానని పేర్కొన్నారు..

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com
సినిమా
CINEMA

# కాశీ నేపథ్యంలో మహేశ్ సినిమా?



మహేష్‌బాబు కథానాయకుడిగా రాజమౌళి దర్శకత్వంలో రూపొందుతున్న జంగిల్ అడ్వెంచరస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ నిర్మాణం నుంచే ప్రేక్షకుల్లో ఆసక్తినిరేకెత్తిస్తున్నది. లార్జర్ దేన్ లైఫ్ కథాంశాలతో వెండితెరపై మ్యాజిక్ చేస్తుంటారు రాజమౌళి. ఈ నేపథ్యంలో ఈ సినిమా కథేమిటన్నది అందరిలో ఆసక్తిని పెంచుతున్నది. అమెజాన్ అడవుల నేపథ్యంలో ట్రెజర్ హంట్ కథాంశమిదని గతంలో వార్తలొచ్చాయి. తాజా సమాచారం ప్రకారం ఈ కథలో కాశీ నేపథ్యం కీలకంగా ఉంటుందని తెలిసింది. భారతీయ పురాణాలతో సంబంధం కలిగిన అడ్వెంచరస్ జర్నీగా రాజమౌళి ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారని సమాచారం. హనుమంతుడి స్ఫూర్తితో కథానాయకుడి పాత్రను తీర్చిదిద్దారని ప్రచారం జరుగుతున్నది. కాశీ నేపథ్య సన్నివేశాల కోసం హైదరాబాద్‌లో కాశీ పట్టణాన్ని తలపించేలా సెట్స్ నిర్మాణం జరుగుతున్నదని తెలుస్తున్నది. మైథాలజీ, హిస్టరీలతో కూడిన అడ్వెంచరస్ థ్రిల్లర్‌గా రాజమౌళి ఈ సినిమాను తీర్చిదిద్దుతున్నారని చెబుతున్నారు. ప్రస్తుతం ఒడిశాలోని కోరాపుట్ పర్వతపంక్తుల్లో ఈ సినిమా షూటింగ్ జరుగుతున్నది. దుర్గా ఆర్ట్స్ పతాకంపై కె.ఎల్.నారాయణ తెరకెక్కిస్తున్న ఈ చిత్రానికి 'గరుడ' అనే టైటిల్ ప్రచారంలోఉంది.







# గద్దర్ అవార్డుల విధివిధానాలు ఖరారు

ఈ ఏడాది నుంచి తెలంగాణ ప్రభుత్వం గద్దర్ తెలంగాణ ఫిల్మ్ అవార్డులను ప్రదానం చేయబోతున్న విషయం తెలిసిందే. ప్రతీ ఏడాది ఉగాది రోజున ఈ పురస్కారాలను అందజేస్తారు. ఈ నేపథ్యంలో మంగళవారం గద్దర్ తెలంగాణ చలన చిత్ర అవార్డులకు సంబంధించిన విధి విధానాలను ఖరారు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణ సినిమా రంగానికి విశేష సేవలందించిన పైడి జయరాజ్, కాంతారావు పేర్లపై ప్రత్యేక అవార్డులు ఇవ్వాలని, ప్రముఖ నటులు ఎం.ప్రభాకర్ రెడ్డి పేరుపై ఉన్న అవార్డును కొనసాగించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నెల 13వ తేదీ నుంచి అవార్డుల కోసం దరఖాస్తులను స్వీకరిస్తారు.





# మూలాలు మరచిపోతున్నారేమో!?

విజయాల విషయంలో బాలీవుడ్ ఈ మధ్య కాలంలో వెనుకపడ్డ మాట వాస్తవం. స్త్రీ2, ఛావా లాంటి అరుదైన మెరుపులు కూడా అప్పుడప్పుడే తారసపడుతున్నాయి. ఇటీవల జరిగిన ఓ ఫిల్మ్ ఫెస్టివల్‌లో సీనియర్ బాలీవుడ్ రచయిత జావేద్ ఆక్తర్ ఈ విషయంపై మాట్లాడారు. 'గతంతో పోలిస్తే బాలీవుడ్ సినిమాలకు హిందీ ప్రేక్షకులు పెద్దగా కనెక్ట్ కాలేకపోతున్నారు. ముక్కూ మొహం తెలియని దక్షిణాది హీరోల సినిమాలు ఇక్కడ వందలకోట్లు వసూలు చేస్తున్నాయి. బాలీవుడ్ సినిమాలు ఇలా వెనుకబడటంపై మీ అభిప్రాయం ఏంటి?'అని అదే వేడుకలో పాల్గొన్న బాలీవుడ్ అగ్ర నటుడు ఆమిర్‌ఖాన్‌ను జావెద్ ప్రశ్నించారు. దీనిపై ఆమిర్ మాట్లాడుతూ 'ప్రేక్షకులకు వినోదాన్ని అందించడంలో హిందీ రచయితలు, దర్శకులు కాస్త ఎక్కువ స్వేచ్ఛ తీసుకుంటున్నారేమో!?. శ్రుతిమించిన శ్రద్ధతో మూలాలు మరిచిపోతున్నారేమో!?. భావోద్వేగాలను మిళితం చేయడంలో, జీవితాల్లోని వివిధ కోణాలను స్పృశించడంలో మనం వెనుకబడుతున్నామేమో!?. నావరకూ నా మనసు లోతుల్లో ఏది అనిపిస్తే అదే చేస్తా. హిట్ ఫ్లాపుల గురించి అస్సలు ఆలోచించను. ప్రతి దానికీ హంగులు, రంగులు దిద్దాల్సిన పనిలేదు.

# సందీప్‌రెడ్డి షరతుల చిట్టా?

ఫౌజీ, ది రాజాసాబ్ సినిమాల షూటింగుల్లో అగ్రహీరో ప్రభాస్ బిజీగా ఉన్నారు. దర్శకుడు సందీప్‌రెడ్డి వంగా 'స్పిరిట్' స్క్రిప్ట్, ప్రీప్రొడక్షన్ పనుల్లో క్షణం తీరిక లేకుండా ఉన్నారు. ప్రభాస్ తాను చేస్తున్న రెండు సినిమాలను ముగించే వరకూ సందీప్‌రెడ్డి సైలెంట్‌గానే ఉంటారట. 'స్పిరిట్' లొకేషన్‌లోకి ప్రభాస్ ఎంట్రీ ఇచ్చాక, ఇక పూర్తిగా తన ఆధీనంలోనే ఉండాలనే షరతుని ప్రభాస్ ముందుంచారట సందీప్‌రెడ్డి వంగా. ఇంకా ప్రభాస్ ముందు ఆయన ఉంచిన షరతులు ఇలా ఉన్నాయి. ' 'స్పిరిట్' పూర్తయ్యే వరకూ మరో సినిమా చేయకూడదు. ఆ లుక్‌తో బయట కనిపించకూడదు. వారానికి ఒకరోజో, రెండ్రోజులో కాల్షీట్లు ఇస్తే కుదరదు.. బంచ్‌గా కాల్షీట్లు కావాలి. బాడీ డబుల్స్‌పై ఆధారపడి షాట్లు తీయను.. నా లొకేషన్‌లో డూప్ ప్రస్తావన రాకూడదు..' ఇవీ సందీప్‌రెడ్డి కండీషన్లు. హీరో అనేవాడు సందీప్‌రెడ్డి వంగాకి సరండర్ అయితే.. అతను ఎలాంటి అవుట్‌పుట్ ఇస్తాడో.. అర్జున్‌రెడ్డి, యానిమల్ సినిమాలు చెప్పేశాయి. అందుకే ప్రభాస్ కూడా 'సరే' అన్నారట. ప్రస్తుతం ఈ షరతుల చిట్టా ఫిల్మ్ సర్కిల్స్‌లో చక్కర్లు కొడుతున్నది. 'స్పిరిట్'లో ప్రభాస్ పవర్‌ఫుల్ పోలీస్‌ఆఫీసర్‌గా కనిపించనున్న విషయం తెలిసిందే. కరీనాకపూర్, సైఫ్ అలీఖాన్ దంపతులు ఇందులో విలన్లుగా నటిస్తున్నట్టు వార్తలు వినిపిస్తున్నాయి. వచ్చే ఏడాది చివర్లోకానీ, 2027 ప్రథమార్ధంలోగానీ 'స్పిరిట్' విడుదలయ్యే అవకాశం ఉంది.

# మూడోసారి ముచ్చటగా?

విజయ్ దేవరకొండతో కలిసి నటించిన 'ఖుషి' తర్వాత మళ్లీ తెలుగు సినిమా చేయలేదు సమంత. తెలుగుతెరపై ఆమె పునరాగమనం కోసం అభిమానులు ఆతృతగా ఎదురుచూస్తున్నారు. ఎట్టకేలకు సామ్ టాలీవుడ్ రీఎంట్రీకి ముహూర్తం కుదిరినట్టు విశ్వసనీయ సమాచారం. సమంతతో జబర్దస్త్, ఓ బేబీ సినిమాలను తెరకెక్కించిన లేడీ డైరెక్టర్ నందినీరెడ్డి ఇటీవలే సమంతకు ఓ కథ వినిపించారట. దానికి సామ్ కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని తెలుస్తున్నది. సమంత కెరీర్‌లోనే 'ఓ బేబీ'ని మెమరబుల్ మూవీ అని చెప్పొచ్చు. మరి ఈ సారి సమంతతో నందినీరెడ్డి ఎలాంటి సినిమా చేస్తారో చూడాలి.



# 2 వరోజు ఎమ్మార్పీఎస్ నిరసన దీక్షలు

**మాదిగలకు నమ్మక ద్రోహం చేస్తున్న సిఎం రేవంత్ రెడ్డి**

**ఖబర్దార్ తగిన గుణపాఠం తప్పదు**



**సంగారెడ్డి మార్చి 12 అక్షిత ప్రతినిధి :**

ఎంఆర్ పిఎస్ అనుబంధం సంఘాల ఆధ్వర్యంలో 2వరోజు సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ఉద్యోగ నియామకాల ఫలితాలు, నియామకాలను ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత అయ్యేంతవరకు నిలిపివేయాలని జరుగున నిరసన దీక్షలు ఎంఆర్ పిఎస్ జిన్నారం మండల్ ఇంచార్జి మెల్లి నవీన్ మాదిగ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్య అతీదిగా జిల్లా అధ్యక్షులు బుచ్చేంద్ర మాదిగ పాల్గొన్నారు.అనంతరం అయన మాట్లాడుతూ మాదిగలకు అసంబ్లీ సాక్షి గా సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని తుంగలో తొక్కుతూ గ్రూప్ 1, గ్రూప్ 2, ఫలితాలు విడుదల చేయడం మాదిగలకు నమ్మకద్రోహం చేయడమే, మాటకు కట్టుబడని సీఎం మాదిగలతో పెట్టుకోవద్దు, తగిన గుణపాఠం తప్పదు. ఇప్పటికైనా కళ్ళు తెరిచి ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధతను పూర్తి చేసిన అనంతరం ఉద్యోగ ఫలితాలు విడుదల చేసి నియమకాలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. లేనిపక్షంలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మరో యుద్ధానికి సిద్ధమవుతామని హెచ్చరిస్తున్నమని అన్నారు. ఈ కార్యక్రమంలో సదక్ల కృష్ణ మాదిగ ఎంఎస్పి సీనియర్ నాయకులు గంధగళ్ళ వీరయ్య మాదిగ ఎంఎస్ పి జిల్లా గౌరవ అధ్యక్షులు ముత్తరగల్ల రాజు మాదిగ, ఎంఎస్పీ జిల్లా ప్రధాన కార్యదర్శి,, దేవరంపల్లి అశోక్ మాదిగ ఎం జె ఎఫ్ ఉమ్మడి జిల్లా ఇంచార్జ్, కొంగేరి కృష్ణ మాదిగ పటాన్చెరు నియోజకవర్గం, గంగేరి శ్రీనివాస్ మాదిగ సీనియర్ నాయకులు, కందుకూరు యేసయ్య మాదిగ ఎమ్మార్పీఎస్ అమీన్పూర్ మండలం, బక్కల్లో మల్లేశం మాదిగ, ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి అదుపుకు గట్టి నిఘా

**మిర్యాలగూడ మార్చి 12 అక్షిత ప్రతినిధి :**



మిర్యాలగూడ పట్టణంలోగంజాయి, మాదక ద్రవ్యాలు అదుపు చేసేందుకు గట్టి నిఘా పెడ్తానని ఒన్ టౌన్ నూతన ఇన్స్పెక్టర్ ఎం.మోతీరామ్ బుధవారం విలేఖరులతో అన్నారు. గంజాయి ఎక్కువగా మిర్యాలగూడ ప్రాంతానికి వస్తున్నదని ప్రస్తుతం అదుపులో ఉన్న గట్టి నిఘా పెడ్తానని ఆయన అన్నారు. అదేవిధంగా ఒన్ టౌన్ పరిధిలోని చర్చి రోడ్డు, రాజీవ్ చౌక్ నుండి ఈదూలగూడ వరకు ట్రాఫిక్ నియంత్రిస్తామని ఆయన అన్నారు. సబ్ కలెక్టరేట్ ముందు ట్రాఫిక్ జాం కాకుండా చూస్తామని ఆయన అన్నారు. ప్రజల సహకా రంతో శాంతి భద్రతలు మెరుగు పరుస్తామని దొంగతనాలు నివారిస్తామని ఆయన అన్నారు.

## హెూలీ వేడుకలపై ఆంక్షలు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

బహిరంగ ప్రదేశాలపై, ఇష్టం లేని వ్యక్తులపై, వాహనాలపై రంగులు, రంగు నీళ్లు చల్లకూడదు.బైకులపై, కార్లల్లో గుంపులుగా తిరిగి శాంతిభద్రతలకు విఘాతం కలిగించకూడదు. మార్చి 14వ తేదీన గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో మాంసం షాపులు బంద్ చేయాలని హైదరాబాద్, సైబరాబాద్ పోలీస్ కమిషనర్లు ఆదేశాలు జారీ చేశారు.

## మహిళా ఎఎస్ఐ, కానిస్టేబుల్స్ ను సన్మానించిన వాసవి క్లబ్


**మిర్యాలగూడ, మార్చి 12 అక్షిత ప్రతినిధి :**



వాసవీ క్లబ్ గ్రేటర్ మిర్యాలగూడ ప్రెసిడెంట్ మంచుకొండ శ్రీనివాస్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా బుధవారం స్థానిక ఒన్ టౌన్ పోలీసు స్టేషన్ లో ఎఎస్ఐ గోపమ్మ, కానిస్టేబుల్స్ పోలీసు మహిళలకు, వాసవీ క్లబ్ మహిళలకు ఘన సన్మానం చేశారు. కార్యక్రమంలో సెక్రటరీ రంగా శ్రీనివాస్, కోశాదికారి ఇడుకుళ్ళ శ్రీనివాస్, ఐపీసీ మీరియాల శత్రయ, ఆర్సి. వెచ్చా సతీష్, ఆర్ఎస్ లకుమారపు రమేష్, జోన్ చైర్మన్ రేపాల శ్రీనివాస్, మందలపు శ్రీనివాస్, ఓరుగంటి శేఖర్, ఓరుగంటి వెంకటేశ్వర్లు, ప్రకాష్, నాగుబండి జనాభాయి , సిహెచ్.శ్రీనివాస్, డి.చంద్ర శేఖర్ , ఇతర వాసవీ క్లబ్ గ్రేటర్ సభ్యులు,

## రైతులకు మెరుగైన విద్యుత్ సరఫరా చేస్తా

**డిఈగా శ్రీనివాసచారి బాధ్యతలు స్వీకారం**



మిర్యాలగూడ మార్చి 12 అక్షిత ప్రతినిధి : మిర్యాలగూడ విద్యుత్ డివిజన్ పరిధిలో ప్రజలకు ముఖ్యంగా రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా విద్యుత్ సరఫరా చేస్తామని బుధవారం మిర్యాలగూడ విద్యుత్ డివిజనల్ ఇంజనీర్ గా బాధ్యతలు చేపట్టిన ఎం. శ్రీనివాసచారి అన్నారు. యాదాద్రి భువనగిరి విద్యుత్ సర్కిల్ కార్యాలయంలో డిఇ పని చేసి బదిలీపై వచ్చిన ఆయన బాధ్యతలు చేపట్టిన అనంతరం విలేఖరులతో మాట్లాడుతూ తాను జహీరాబాద్, గజ్వేల్ ఏడిఇగా, అనంతరం హైదరాబాద్ లో, అనంతరం యాదాద్రిలో పనిచేసి రైతులకు మెరుగైన విద్యుత్ అందించానని ఆయన అన్నారు. మిర్యాలగూడ నాగార్జునసాగర్ ఎడమ కాల్వ ఆయకట్టు ప్రాంతమైన బోరు మోటార్లు, ఎత్తిపోతల పథకాలకు 18 గంటలు విద్యుత్అందించేందుకు చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. ఆయన వెంట కార్యాలయం సూపరింటెండెంట్ కోట విజయ్ కుమార్ ఉన్నారు. అతి తక్కువ కాలంలో డివిజనల్ ఇంజనీర్లు బదిలీ కావడం గమనార్హం.

# జర్నలిస్టుల ఆరోగ్య పథకంపై త్వరలో సమావేశం





## -టీయూడబ్ల్యూజే ప్రతినిధి బృందానికి మంత్రి దామోదర్ హామీ

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

రాష్ట్రంలో జర్నలిస్టులకు, వారి కుటుంబ సభ్యులకు ఆరోగ్య పథకాన్ని పగడ్బందీగా అమలు చేసేందుకు గాను త్వరలో ఉన్నత స్థాయి సమావేశం నిర్వహిస్తామని రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సి.దామోదర్ రాజ నరసింహ హామీ ఇచ్చారు. బుధవారం నాడు తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) రాష్ట్ర అధ్యక్షులు కె.విరాహత్ అలీ నేతృత్వంలో ప్రతినిధి బృందం అసెంబ్లీ లోని ఛాంబర్ లో మంత్రి దామోదర్ రాజ నర్సింహాను కలిసి జర్నలిస్టుల ఆరోగ్య పథకం అమలుపై చర్చించింది. అంతేకాకుండా వినతి పత్రాన్ని అందించింది. ఈ సందర్భంగా విరాహత్ అలీ మాట్లాడుతూ, గత ఐదేళ్లుగా రాష్ట్రంలో జర్నలిస్టుల ఆరోగ్య పథకం అమలుకాక పోవడంతో జర్నలిస్టులు అనుభవిస్తున్న కష్టాలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అసలే ఆర్థిక కష్టాలతో జీవితాలు కొనసాగిస్తున్న జర్నలిస్టులకు, వైద్య ఖర్చులు మరింత భారంగా మారాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అప్పులు చేసి జర్నలిస్టులు వైద్యం పొందే పరిస్థితి నెలకొందని ఆయన అన్నారు. దీనిపై స్పందించిన మంత్రి దామోదర్ రాజనర్సింహా మాట్లాడుతూ జర్నలిస్టులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, త్వరలోనే ఈ సమస్యకు పరిష్కారం చూపేందుకు ప్రత్యేక కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మంత్రిని కలిసిన టీయూడబ్ల్యూజే ప్రతినిధి బృందంలో యూనియన్ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి కల్కురి రాములు, రాష్ట్ర కార్యదర్శి వరకాల యాదగిరి, ఐజేయు జాతీయ కౌన్సిల్ సభ్యుడు రజనీకాంత్ తో పాటు పలువురు సీనియర్ జర్నలిస్టులు ఉన్నారు.

## సమస్యల సాధనకు బలమైన పోరు

**ఐద్వా, యూటీఎఫ్ ఆధ్వర్యంలో సదస్సు**

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**





సమస్యల సాధన కోసం మహిళలు బలమైన పోరాటాలు చేయాలని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి గోకబోయిన నాగమణి, ఐద్వా సీనియర్ నాయకురాలు గాదె పద్మ కోరారు. ఐద్వా, యూటీఎఫ్ ఆధ్వర్యంలో బాలికల హాస్టల్ లో మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా సాధికారత సమానత్వం పై సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలకు అన్ని రంగాలలో సమానత్వం కల్పించాలని కోరారు. మహిళపై జరిగే దాడులను అరికట్టేందుకు ప్రభుత్వం ప్రత్యేక చట్టాలు తీసుకురావాలని సూచించారు. మహిళా సమస్యల సాధన దిశగా చేసిన పోరాటాలు, ఉద్యమాలు జరిగిన పరిణామాలు గుర్తు చేశారు. సమానత్వ సాధనను వేగవంతం చేసే దిశగా, ప్రభుత్వాలు కార్యాచరణ చేస్తామని, చేసేదిశగా, ఉద్యమించాలని కోరారు. అనంతరం మహిళలను సన్మానించారు. కార్యక్రమంలో మధ్యాహ్న భోజనం కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షురాలు కరిమునిస్సా, ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి పాదురీ గోవర్ధనా, యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి వేదశ్రీ, హాస్టల్ వార్డెన్ సంధ్యారాణి సిబ్బంది సకినా బీ పాల్గొన్నారు.

# విద్యారంగానికి పెద్దపీట

**ప్రభుత్వ విద్యారంగం తీరు అధ్వాన్నం**

**ప్రైవేటు రంగంతో పోటీపడలేక పోతున్నారు**

**లెక్చరర్లు కళాశాలలను తీర్చిదిద్దాలి**

**గత పాలనలో నిరుద్యోగ సమస్య తీవ్రం**

**అధికారంలోకి రాగానే 55 రోజుల్లో నియామకాలు**

**ఉద్యోగ నియామకపత్రాలు అందించిన సిఎం రేవంత్‌రెడ్డి**

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణలోని ఇంటర్ కాలేజీలను గొప్పగా తీర్చి దిద్దాల్సిన బాధ్యత జూనియర్ లెక్చరర్ల మీద ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తమ ప్రభుత్వం విద్యారంగానికి పెద్ద పీట వేస్తున్నట్టు తెలిపారు. గత ప్రభుత్వంతో పోలిస్తే తమ ప్రభుత్వం ఉద్యోగ నియామకాలు వేగంగా చేపట్టిందన్నారు. గత ప్రభుత్వం సాగదీసి నిరుద్యోగుల ఆత్మహత్యలకు కారణమైందని.. కానీ తాము మాత్రం 55 రోజుల్లోనే నియామకాలు పూర్తి చేశామని రేవంత్ చెప్పుకొచ్చారు. కొత్తగా ఉద్యోగాలు పొందిన 1292 మంది జూనియర్ లెక్చరర్లకు, 240 మంది పాలిటెక్నికల్ లెక్చరర్లకు రవీంద్ర భారతిలో సీఎం రేవంత్ రెడ్డి నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. తెలంగాణలో విద్యా ప్రమాణాలు పడిపోవడం ఆందోళనకరమన్నారు. కొత్తగా నియామకమైనవారు తెలంగాణ భవిష్యత్‌ను తీర్చిదిద్దాలని సూచించారు. ఉద్యోగాలపై కోర్టుల్లో చిక్కుముడులు విప్పుతూ సమస్యలు పరిష్కరిస్తున్నా మన్నారు. తెలంగాణలో ప్రైవేట్ స్కూళ్లు, కాలేజీలతో గవర్నమెంట్ విద్యాలయాలు పోటీ పడలేకపోవడం బాధాకరం అన్నారు. ప్రైవేట్ స్కూళ్లలో చదువు చెప్పే వారికన్నా గవర్నమెంట్ లెక్చరర్లకే ఎక్కువ నాలెడ్జ్ ఉందని.. అయినా రిజల్ట్ వారికంటే తక్కువ రావడంపై శ్రద్ధ పెట్టాలన్నారు. ప్రైవేట్ సంస్థలకు ధీటుగా ప్రభుత్వ స్కూళ్లు, కాలేజీలను తీర్చి దిద్దాలని చెప్పుకొచ్చారు. ఒక ఇంట్లో ప్రభుత్వ ఉద్యోగం వస్తే..ఆ కుటుంబ భవిష్యత్ మారిపోతుందని.. వారి కష్టాలన్నీ తొలగిపోతాయని వివరించారు. భవిష్యత్ లో మరిన్ని నోటిఫికేషన్లు ఇచ్చి తాము ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటామన్నారు. తమ ప్రభుత్వం ఏర్పడటంలో నిరుద్యోగుల పాత్ర కీలకం అని గుర్తు చేశారు.ఉద్యోగ బాధ్యతలు చేపడుతున్న వారికి సీఎం అభినందలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఇచ్చిన మాటల ప్రకారం 57,946 ఉద్యోగ నియామకాలు చేపట్టామని గర్వంగా చెబుతున్నామన్నారు. దేశ చరిత్రలో ఏ రాష్ట్రంలో అయినా మొదటి సంవత్సరంలోనే 50 వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాలు చేపట్టిన రాష్ట్రం తెలంగాణ మాత్రమే అని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగ నియామకాల్లో అభివృద్ధి పథంలో నడిస్తే భవిష్యత్‌తరాల అభివృద్ధికి ఉపయోగపడుతుందన్నారు. తెలంగాణ ఉద్యమానికి నిరుద్యోగం కూడా ఒక కారణమన్నారు. తెలంగాణ సాధనలో నిరుద్యోగులది కీలకపాత్ర అని చెప్పుకొచ్చారు. కేసీఆర్ కుటుంబంలో ఉద్యోగాలు పోవడం వల్లే ఇప్పుడు నిరుద్యోగులకు ఉద్యోగాలు వస్తున్నాయన్నారు. బీఆర్ఎస్ హయాంలో ఉద్యోగ నియామకాలు చేపట్టలేదని.. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక 50 వేల ఉద్యోగ నియామకాలు చేపట్టామని తెలిపారు. దేశ భవిష్యత్ తరగతి గదుల్లోనే ఉందని గ్రహించాలన్నారు. 55 రోజుల్లోనే 11 వేల టీచర్ పోస్టులు భర్తీ చేశామన్నారు. విద్యార్థులపై ప్రభుత్వం పెట్టేది ఖర్చు కాదని.. అది వారి భవిష్యత్‌కు పెట్టుబడి అని చెప్పుకొచ్చారు. తెలంగాణలో విద్యా ప్రమాణాలు పెంచాలని తెలిపారు. ప్రభుత్వ స్కూళ్లలో విద్యాప్రమాణాలు పెంచేందుకే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్‌ను నిర్మించబోతున్నామన్నారు. ఇటీవలే 55 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ కోసం రూ.11000 కోట్లు కేటాయించామని తెలిపారు. విద్యార్థి, నిరుద్యోగుల్లో నైపుణ్యాన్ని పెంచేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేశామని సీఎం చెప్పారు. చదువుతో పాటు సాంకేతిక నైపుణ్యం ఉండాలన్నారు. ప్రపంచమంతా తెలంగాణ వైపు చూస్తోందన్నారు. ఐటీ, ఫార్మా రంగాల్లో ప్రపంచానికే తెలంగాణ నుంచి ఎగుమతులు జరుగుతున్నాయన్నారు. చదువుతో పాటు క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. క్రీడలు మన దేశ ప్రతిష్టను పెంపొందిస్తాయని చెప్పుకొచ్చారు. క్రికెటర్ సిరాజ్‌కు డీఎస్పీ ఉద్యోగం కల్పించామన్నారు. బాక్సర్ నిఖత్ జరీన్‌కు గ్రూప్-1 ఉద్యోగం ఇచ్చామన్నారు. పారాలింపిక్స్ క్రీడాకారిణి దీప్తికి గ్రూప్-2 ఉద్యోగం ఇచ్చామని అన్నారు. కొంతమంది స్ట్రెచర్ స్ట్రెచర్ అని మాట్లాడుతున్నారని.. స్ట్రెచర్ ఉందని విర్రవీగినవారు స్ట్రెచర్ మీదకు వెళ్లారన్నారు. స్ట్రెచర్ అనేది స్థానానికి తప్ప వ్యక్తులకు ఉండదని తెలిపారు. కేసీఆర్ తమకు వారసత్వంగా ఇచ్చింది అప్పులు, తప్పులు మాత్రమే అని అన్నారు. ప్రతీ నెలా రూ. 6500 కోట్లు కేసీఆర్ చేసిన అప్పులు తప్పులకే సరిపోతుందన్నారు. రాష్ట్రానికి కేసీఆర్ ఆర్థికంగా క్యాన్సర్ ఇచ్చారని.. క్యాన్సర్ ముదురుతుంటే రాష్ట్రం దివాళా తీసిందంటారా అని అంటున్నారని.. వాస్తవాన్ని ఎన్నాళ్ళు దాచిపెడతారని అన్నారు. తాను వాస్తవాలు చెబుతుంటే? దిగిపో దిగిపో అని మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కేసీఆర్ కుటుంబం మొత్తం ఫ్యామిలీ ప్యాకేజ్‌లా అబద్దాలు మాట్లాడుతున్నారన్నారు. 'అబద్దాల ప్రాతిపదికన తాను రాష్ట్రాన్ని నడపను. వాస్తవాలు మీతో పంచుకుని రాష్ట్రాభివృద్ధికి కృషి చేస్తా. తెలంగాణలో భావితరాల భవిష్యత్ నిర్మాణానికి మీ సహకారం అవసరం. ఎంతసేపు సీఎం కుర్చీని లాక్కుంటామంటే ఎలా.. నన్ను పనిచేయనివ్వాలి కదా మీరు' అంటూ సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రరభాకర్, కేశవరావు, మేయర్ గద్వాల విజయలక్ష్మి, సిఎస్ శాంతికుమారి, విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY



## తెలంగాణ దిక్సూచి

గురువారం, 13 మార్చి 2025 పేజీలు : 8

### నీర్నెంల గ్రామ సమస్యల్ని పరిష్కరించాలి



వార్త 8లో

# రంగుండ్ల తండ ప్రగతికి కృషి

### కలెక్టర్ ఇలా త్రిపాఠి

"దర్తీ ఆబ జన జాతీయ గ్రామ ఉత్కర్ష్ అభియాన్" పథకం కింద తిరుమలగిరి సాగర్ మండలం, రంగుండ్ల తండాలో మౌలిక వసతుల కల్పనకై జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి బుధవారం రంగుండ్ల తండాను సందర్శించారు. ఈ పథకం కింద పనులు చేపట్టేందు ఉన్న అవకాశాలు, తదితర అంశాలపై ప్రణాళిక రూపొందించాలని అధికారులను ఆదేశించారు.



వార్త 2లో



### ప్రజా సేవకై స్ట్రెంత్ ఫౌండేషన్ నిర్మాణం

వార్త 8లో



### నాగార్జున ఉన్నత పాఠశాలలో భద్రత అగ్నిమాపక సిబ్బంది అవగాహన కార్యక్రమం

వార్త 8లో



వార్త 2లో

## స్పెషల్ గ్రేడ్ మున్సిపాలిటీగా మిర్యాలగూడ

మిర్యాలగూడ గ్రేడ్ ఒన్ మున్సిపాలిటీ నుండి స్పెషల్ గ్రేడ్ మారనుందని విశ్వసనీయ ప్రజా ప్రతినిధి వర్గాల ద్వారా తెలిసింది.

## మహనీయుల ఆశయ సాధనకు కృషి

### తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్ అసోసియేషన్ అధ్యక్షుడు కూరెళ్ల మహేష్ కుమార్



వార్త 2లో



### చెరుకు రైతులకు తీపి కబురు

వార్త 8లో

# రంగుండ్ల తండ ప్రగతికి కృషి





## కలెక్టర్ ఇలా త్రిపాఠి

**తిరుమలగిరి సాగర్, అక్షిత న్యూస్ :**

“దర్తీ ఆబ జన జాతీయ గ్రామ ఉత్కర్ష్ అభియాన్” పథకం కింద తిరుమలగిరి సాగర్ మండలం, రంగుండ్ల తండాలో మౌలిక వసతుల కల్పనకై జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి బుధవారం రంగుండ్ల తండాను సందర్శించారు. ఈ పథకం కింద పనులు చేపట్టేందు ఉన్న అవకాశాలు, తదితర అంశాలపై ప్రణాళిక రూపొందించాలని అధికారులను ఆదేశించారు. “దర్తి ఆబ జన్ జాతీయ గ్రామ ఉత్కర్ష్ అభియాన్” పథకం కింద గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ పథకంలో భాగంగా గ్రామంలో అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన ,పనులు చేపట్టడం, కనీస వసతులు ఏర్పాటు చేయడం వంటివి ఆయా శాఖల ద్వారా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ముఖ్యంగా రంగుండ్ల తాండలో జల్ జీవన్ కింద పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ ద్వారా వాన నీటి కట్టడాలను చేపట్టాలని, గ్రామంలో అన్ని ప్రభుత్వ సంస్థల్లో సోలార్ లైట్లు ఏర్పాటు చేయాలని, 10 హెచ్ పి సోలార్ పంప్ ఏర్పాటు చేయాలని, పబ్లిక్ టాప్ ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని , ఐసిడిఎస్ ద్వారా అంగన్వాడీ నిర్మాణం, లైబ్రరీ, స్వయం సహాయక మహిళా సంఘాల ద్వారా ఎం ఎస్ ఎం ఈ కింద మిరప పంటకు సంబంధించి ఒక యూనిట్ ను ఏర్పాటు చేయాలని, వ్యక్తిగతంగా చేపలు పట్టుకునేందుకు ఒక ఎకరం స్థలంలో డేమాన్స్ట్రేషన్ బ్లాక్ ఏర్పాటు చేయాలని, ఉద్యాన పంటల కింద సబ్సిడీపై డ్రిప్ ఇరిగేషన్ వంటివి ఇచ్చేందుకు చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ పథకం ద్వారా చేపట్టే పనులకు కేంద్ర ప్రభుత్వం ద్వారా అవసరమైన నిధులు సమకూర్చడం జరుగుతుందని, జిల్లాలోని అన్ని గిరిజన గ్రామాలలో” దర్తి ఆబ జన్ జాతీయ గ్రామ ఉత్కర్స్ అభియాన్” పథకాన్ని అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ పథకాన్ని దేశ ప్రధాని నరేంద్ర మోడీ గత సంవత్సరం నవంబర్ 15న లాంఛనంగా ప్రారంభించగా, జిల్లాలో ఈ పథకం అమలులో భాగంగా జిల్లా కలెక్టర్ పైలెట్ పద్ధతిన ముందుగా రంగుండ్ల తాండను ఎంపిక చేసుకొని ఆ గ్రామంలో ఉన్న సౌకర్యాలు, కల్పించాల్సిన మౌలిక వసతులపై అధికారులు, గ్రామస్తులతో సమీక్షించడం జరిగింది. జిల్లా ఇన్చార్జి గిరిజన అభివృద్ధి అధికారి, గృహ నిర్మాణ శాఖ పి డి రాజకుమార్ తదితరులు ఉన్నారు.

# అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలి,,సీపీఎం

**దేవరకొండ / అక్షిత ప్రతినిధి :**

దేవరకొండ మండల కేంద్రంలోని సంతోషిమాత కాలనీలో సిపిఎం ఆధ్వర్యంలో ప్రజాపోరులో భాగంగా మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యలను పరిష్కరించాలని సర్వేలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం దేవరకొండ మండల కార్యదర్శి నల్ల వెంకటయ్య మాట్లాడుతూ మండల కేంద్రంలో అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి నిరుపేదలను ఆదుకోవాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో నిరుపేదలకు అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు అదేవిధంగా అనేక వీధుల్లో సిసి రోడ్లు, డ్రైనేజీలు సక్రమంగా వెయ్యడం లేదని అన్నారు. నల్లాల ద్వారా నీరు సక్రమంగా అందడం లేదని,పలు కాలనీలో డ్రైనేజీలు నిర్మించక పోవడం వల్ల మురుగు నీరు రోడ్ల మీదికి ఇండ్లలోకి రావడంతో దుర్వాసనతో వీధుల్లో తిరగడం ఇబ్బందికరంగా మారిందని అన్నారు. డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడం వల్ల దోమలకు నిలయంగా మారి ప్రజలు అనారోగ్య బారిన పడే ప్రమాదం ఉందని, బ్లీచింగ్ పౌడర్, దోమల మందు కూడా కొట్టడం లేదని, వెంటనే సిసి రోడ్లు డ్రైనేజీలు నిర్మించి పారిశుధ్యం సక్రమంగా నిర్వహించాలని కోరారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఎం ఆధ్వర్యంలో మండలంలో అన్ని గ్రామాలలో ప్రజా సమస్యలను గుర్తించి,అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే విధంగా కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు బిజిలి లింగయ్య, యాదగిరి,పాత్ర బోయిన జ్యోతి, ఎండి రహీం,బూడిగ వెంకటేష్, ఎండి ఇక్బాల్వాలి,కామేపల్లి వెంకటయ్య, మైనం నరసింహ,కోన్ రెడ్డి,రమేష్,అంజయ్య,రాములు, మంగమ్మ,పూజ, ముత్తమ్మ,నల్ల ముత్యాలు,ఆకులపల్లి సైదులు, భాషపాక కావేరి, పాల్గొన్నారు.





# మహనీయుల ఆశయ సాధనకు కృషి

### తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్ అసోసియేషన్ అధ్యక్షుడు కూరెళ్ల మహేష్ కుమార్

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

మహనీయుల ఆశయ సాధనకు యువత ఉద్యమించాలని తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్ అసోసియేషన్ అధ్యక్షుడు కూరెళ్ల మహేష్ కుమార్ అన్నారు. బుధవారం తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏప్రిల్ 14న మూసారంబాగ్ నిర్వహించిన మహనీయుల జయంతి ఉత్సవాలకు పోస్టర్ ను ఆవిష్కరించారు. పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్ షిప్ లు తక్షణమే ప్రభుత్వం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకులాలకు వెంటనే పూర్తి స్థాయిలో సిబ్బందిని నియమించాలని కోరారు. పెండింగ్లో ఉన్న అద్దె భవనాల అద్దెలు తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కూరెళ్ళ మహేష్ కుమార్, హైదరాబాద్ జాయింట్ సెక్రెటరీ నిర్మల సతీష్ మహాజన్, జనరల్ సెక్రెటరీ కూరెళ్ళ ఉదయ్ కుమార్,గ్రేటర్ హైదరాబాద్ ఆర్గనైజింగ్ ప్రెసిడెంట్ ధర్మారపు చంద్రశేఖర్, కోఆర్డినేటర్ జిట్ట ఉదయ్,వైస్ కోఆర్డినేటర్ శివ, మీడియా ప్రతినిధి భాను, హైదరాబాద్ సభ్యులు కార్తీక్, సిద్దు పాల్గొన్నారు.

# స్పెషల్ గ్రేడ్ మున్సిపాలిటీగా మిర్యాలగూడ

**మిర్యాలగూడ మార్చి 12 అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ గ్రేడ్ ఒన్ మున్సిపాలిటీ నుండి స్పెషల్ గ్రేడ్ మారనుందని విశ్వసనీయ ప్రజా ప్రతినిధి వర్గాల ద్వారా తెలిసింది. 1983లో మిర్యాలగూడ మేజర్ గ్రామపంచాయతి నుండి సెకండ్ గ్రేడ్ మున్సిపాలిటీగా మారింది. అనంతరం 2005లో గ్రేడ్ ఒన్ గా మారింది. అప్పటి జనాభా 1,05,000 ఉండే, ప్రస్తుతం పట్టణ జనాభా 1,30,000కు చేరింది. పట్టణ విస్తీర్ణం 17 చదరపు కిలో మీటర్లుండే నేడు 28 చదరపు కిలోమీటర్లకు చేరింది. జనాభా, విస్తీర్ణంకు అనుగుణంగా స్థాయి పెంచాల్సి ఉంది. స్పెషల్ గ్రేడ్ చేయాలనుకుంటున్నందున 1,50,000 నుంచి 2లక్షలు జనాభా ఉంటే స్పెషల్ గ్రేడ్ మున్సిపాలిటీగా చేసే అవకాశం ఉంది. అందుకు గాను పట్టణానికి గతంలో శివారు గ్రామాలు నందిపాడు, గణేష్ నగర్ ను పట్టణ పరిధిలోకి తీసుకున్నారు. వార్డులు 36 నుండి 48కు పెరిగాయి. మళ్లీ పట్టణాన్ని మరింత విస్తరించే ఆలోచనతో మిర్యాలగూడ మండలంలోని గూడూరు, అవంతిపురం, యాద్గారుపల్లి, వేములపల్లి మండలంలోని శెట్టిపాలెం, అన్నపురెడ్డిగూడెం గ్రామపంచాయతీలను మిర్యాలగూడ మున్సిపాలిటీలో విలీనం చేసే ప్రత్తిపాదన ఉన్నట్టు తెలిసింది. దీంతో జనాభా రెండు లక్షల వరకు చేరుకునే అవకాశం, విస్తీర్ణం 40 చదరపు కిలోమీటర్ల వరకు పెరిగే అవకాశం ఉంది. అదే విధంగా ఐదు గ్రామాలు విలీనమైతే వార్డులు 48 నుండి 54కు పెరిగే అవకాశం ఉంది.



# డిండి మండలంలోని తాగునీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక నిధుల మంజూరు





**డిండి / అక్షిత ప్రతినిధి :**

వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని డిండి మండలంలో పలు గ్రామాలలో తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ప్రత్యేక చొరవ తీసుకొని నిధులను మంజూరు చేశారు.ప్రతి ఏడాది వేసవి కాలంలో నీటి ఎద్దడితో ఇబ్బందులు ఎదుర్కొనే గ్రామాలకు తాగునీటి సౌకర్యం అందించేందుకు ఎమ్మెల్యే పంచాయతీ అధికారులతో చర్చించి ప్రత్యేక నిధులు మంజూరు చేశారు. ఈ నేపథ్యంలో కొత్త మోటార్లను కొనుగోలు చేసి వేసవిలో తాగునీటి సమస్యకు పరిష్కారం చూపడానికి చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు నిత్యం తాగునీరు అందించేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు. అవసరమైన చోట కొత్త బోర్లు వేయించి,నీటి సమస్య లేకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. వివిధ గ్రామాల ప్రజలు మాట్లాడుతూ అడిగిన వెంటనే అందించినటువంటి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వర రావు ఎమ్మెల్యే కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# రిటైర్డ్ అటవీ శాఖ ఉద్యోగిని బెదిరించి రూ.46లక్షలు వసూలు

## ఇద్దరు నిందితుల అరెస్టు..రూ. 14లక్షలు, కారు, స్మార్ట్ ఫోన్, ప్రామిసరి నోట్లు స్వాధీనం

## డిఎస్పీ రాజశేఖర్ రాజు

**మిర్యాలగూడ, మార్చి 12 అక్షిత ప్రతినిధి :**

విశ్రాంత అటవీ శాఖ ఉద్యోగి (69 సంవత్సరాలు)ని నాలుగేళ్లుగా బెదిరిస్తూ రూ.46లక్షలు వసూలు చేసిన ఇద్దరు నిందితులను అరెస్టు చేసినట్టు మిర్యాలగూడ డిఎస్పీ కె. రాజశేఖర్ రాజు తెలిపారు. బుధవారం సాయంత్రం స్థానిక పోలీస్ సబ్ డివిజన్ కార్యాలయంలో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తిరుమలగిరి మండలం గట్టుమీది తండాకు చెందిన ఆంగోతు గణేష్, కుర్ర శంకర్ లు విశ్రాంత ఉద్యోగి మద్యం మత్తులో ఉండగా వేరే మహిళను అతని వద్ద ఉంచి అసభ్యకర ఫోటోలు, వీడియోలు తీసి గత 4సంవత్సరాలుగా బెదిరిస్తూ సుమారు రూ. 46లక్షలు వసూలు చేశారని ఆయన తెలిపారు. వ్యవసాయంలో వచ్చే ఆదాయం సరిపోక కుటుంబ అవసరాలకు, విలాసాలకు సులభంగా డబ్బు సంపాదించాలని రాగడప బీట్ లో సెక్షన్ ఆఫీసర్ గా పని చేసే సమయంలో నిందితుడు పరిచయమయ్యాడన్నారు. ఉద్యోగ విరమణ అనంతరం అదును చూసి ఫిబ్రవరి 11, 2022న సూర్యాపేటలో బాధితుడితో మద్యం సేవించి గుర్తు తెలియని మహిళను డబ్బు ఇస్తామని మహిళను బాధితుడి ఒడిలో పడుకో బెట్టి వీడియోలు, ఫోటోలు తీసి కుటుంబ సభ్యులకు చూపుతామని బెదిరిస్తూ 2022 సంవత్సరం నుండి 2024 వరకు సుమారు 19 ప్రామిసరీ నోట్లు రాయించుకుని అసలుకు వడ్డీ కలిపి 46లక్షలు వసూలు చేశారని తెలిపారు. బెదిరిస్తున్న విషయం తెలుసుకున్న గణేష్ భార్య ప్రమీల తనకు బంగారు నగలు కావాలని మళ్లీ బెదిరించి డబ్బులు తీసుకుని నగలు చేయించాడని ఆయన తెలిపారు. అదేవిధంగా గణేష్ బావమరిది తిరుమలగిరి సాగర్ మండలం ఎల్లాపురం తండాకు చెందిన కుర్ర శంకర్ కూడ వీడియోలు, ఫోటోలతో బెదిరించి రూ. 2.55లక్షలు ఇవ్వగా బంగారం, ఎర్టిగా కారు కొన్నాడు. మళ్లీ ఫిబ్రవరి నెలలో రూ. 3లక్షలు ఇవ్వాలని లేకుంటే చంపుతానని బెదిరించాడని మిర్యాలగూడ టూ టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారని తెలిపారు. పట్టణంలోని హనుమాన్ పేట్ ఫ్లై ఓవర్ వద్ద బుధవారం ఉదయం ఐదున్నర గంటలకు వాహనాలు తనిఖిలలో నిందితులు గణేష్, శంకర్ లు పారిపోతుండగా పట్టుకుని, ఎర్టిగా కారు, ఒక స్మార్ట్ ఫోన్ స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. నిందితులపై %ఱ%తిరుమలగిరి సాగర్, విజయపురి టౌన్, వాడపల్లి పోలీస్ స్టేషన్లలో కేసులున్నాయని, రౌడీ షీట్ ఓపెన్ చేయనున్నట్టు తెలిపారు. కేసును చెదించిన ఇన్స్పెక్టర్ పి. నాగార్జున, ఎస్ఐలు హరీష్ రెడ్డీ, బి. రాంబాబు, పీసీలు బాలకృష్ణ, కళ్యాణ్, ఎండి. అక్బర్ పాషా, ఎం. రామకృష్ణలను నల్లగొండ ఎస్పీ శరత్ చంద్ర పవార్ అభినందించారు.




# సాగునీటి సమస్యలపై సమన్వయ సమావేశం



**రాయపర్తి అక్షిత ప్రతినిది**

మండల కేంద్రంలోని రైతు వేదికలో జిల్లా కలెక్టర్ వరంగల్ ఆదేశాల మేరకు గట్టికల్ పానిష్ తండ జై రామ్ తండా , ఊకల్ గ్రామ రైతులకు సాగునీటి సమస్యలపై సమన్వయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రైతులు గ్రామాల వారీగా వారి సాగునీటి సమస్యలను గురించి అధికారులకు తెలియపరచారు. సాగునీటి పైపులను కాలువలను పగలగొట్టి సొంత పనుల కోసం మళ్ళించుకుంటున్నారని, వారిని అరికట్టాలని, కాలువ లైనింగ్ రిపేర్ చేసినట్లయితే కట్ట బ్రేక్డౌన్ చేయకుండా ఉంటుందని, పైపు లీకేజీలను కూడా రిపేరు చేయాలని, గ్రామస్తులు వారి వ్యవసాయ పనుల నిమిత్తం పొలాలకు పోవాలంటే కాలవ మీద బ్రిడ్జి కట్టించాలని రైతులు అధికారులను కోరారు. కాలవ నీటిని రైతులు అక్రమంగా మరలించకూడదని కాలువలు తెంపడం పైపులు పగలగొట్టడం చేస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని రైతులకు తెలిపారు. ఏమైనా నీటి సమస్యలు ఉన్నా కూడా సంబంధిత నీటిపారుదల అధికారులకు దృష్టికి తెచ్చినట్లయితే వాటిని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాస్ గారు ఎంపీడీవో కిషన్, ఇరిగేషన్ ఏఈ, మండల వ్యవసాయ అధికారి గుమ్మడి వీరభద్రం నాలుగు గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# హాట్ స్పాట్ కేఫ్ ప్రారంభించిన కాంగ్రెస్ యువ నాయకులు డా.తుమ్మల యుగంధర్

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ఖమ్మం జిల్లా 44 వ డివిజన్ కాంగ్రెస్ నాయకులు గుడిపూడి జగదీష్ ఆధ్వర్యంలో 44వ డివిజన్ మైనార్టీ కాంగ్రెస్ నాయకురాలు షేక్ చాంద్ బేగం అల్లుడు షేక్ జానీ నూతనంగా ఏర్పాటు చేసుకున్న హాట్ స్పాట్ కేఫ్ ను తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు తనయుడు యువ నాయకులు డా.తుమ్మల యుగంధర్ రిబ్బన్ కట్ చేసి



ప్రారంభించారు.అనంతరం పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా హాట్ స్పాట్ ప్రొప్రైటర్ షేక్ జానీ మరియు వారి కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ లో పాల్గొని ఉపవాసం ఉన్న మైనార్టీ పెద్దలను సోదరులను అలింగనం చేసుకుని ఒక్కపొద్దు విడిపించిన యువ నాయకులు డాక్టర్ తుమ్మల యుగంధర్.ఈ కార్యక్రమంలో ఖమ్మం కార్పొరేటర్స్ దుద్దుకూరి వెంకటేశ్వర్లు రాపర్తి శరత్ ఎండి ఆశ్రీప్ ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు బాణాల లక్ష్మణ్ గుడవర్తి శీను మాజీ మేయర్ పాపలాల్ సిపిఎం పార్టీ నాయకులు షేక్ హుస్సేన్ మరియు 44వ డివిజన్ నాయకులు మైనారిటీ నాయకులు యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు. గుడిపూడి జగదీష్ మరియు హాట్ స్పాట్ యాజమాన్యం తుమ్మల యుగేందర్ కి మరియు వచ్చిన కార్పోరేటర్స్ అందరికీ గౌరవంగా శాలువాలతో సన్మానం చేయడం జరిగింది. డైనమిక్ లీడర్ గుడిపూడి జగదీష్ కి శాలువాతో సన్మానం చేసి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.

# శ్రీ చైతన్య,ఓక్లే కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

## ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి తాడూరు భరత్ కుమార్ డిమాండ్

**చేర్యాల, అక్షిత ప్రతినిధి:**

భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) చేర్యాల డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం చేర్యాల ఎంఈఓ కార్యాలయంలో కన్నయ్యకు వినతి పత్రం అందించడం జరిగింది. అనంతరం డివిజన్ కార్యదర్శి తాడూరు భరత్ కుమార్ మాట్లాడుతూ చేర్యాల పట్టణంలోని శ్రీ చైతన్య మరియు ఒక్లే విద్యాసంస్థలు 2024బి2025 విద్యా సంవత్సరం పూర్తి అవ్వక ముందే, రాబోయే 2025బి2026 విద్యా సంవత్సరానికి అడ్మిషన్స్ ప్రారంభించారని, అలాగే వచ్చే సంవత్సరానికి సంబంధించిన బుక్సును ఇప్పుడే తీసుకోవాలని విద్యార్థులకు మరియు విద్యార్థుల తల్లిదండ్రులకు ఫోన్లు చేసి ఒత్తిడి చేస్తున్నారని తెలిపారు. ఇట్టి విషయాలపై సంబంధిత విద్యాశాఖ అధికారి స్పందించి ఓక్లే మరియు శ్రీ చైతన్య విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ధర్నాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు సంజయ్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.




# ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ అమలయ్యే వరకు వివిధ పరీక్ష ఫలితాలు నిలిపివేయాలి

## నల్ల శ్రీకాంత్ జాంభవ్



**చింతపల్లి / అక్షిత ప్రతినిధి :**

ఎమ్మార్పీఎస్ అధినేత మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎంఎస్ఎఫ్ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు దేవరకొండ నియోజకవర్గంలోని ఎంఎస్ఎఫ్ మండల కమిటీ ఆధ్వర్యంలో రిలే దీక్షలు చేపట్టారు మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ దేవరకొండ నియోజకవర్గం ఇంచార్జ్ నల్ల శ్రీకాంత్ జాంభవ్ మాట్లాడుతూ గత సంవత్సరం ఆగస్టు 01న సుప్రీంకోర్టు వర్గీకరణ చేసుకునే అవకాశం రాష్ట్రాలకు ఉందని చెప్పిన ఇంతవరకు చేయకపోవడం సిగ్గుచేటని అన్నారు నిండు అసెంబ్లీ సాక్షిగా మాట్లాడిన రేవంత్ రెడ్డి వర్గీకరణ అమలు చేయకుండా మాదిగలను మోసం చేస్తున్నాడని అన్నారు.డా.జస్టిస్ షమిమ్ అక్తర్ కమిషన్ లో లోపాలను సవరణ చేసి తెలంగాణ రాష్టంలో మాదిగలు ముప్పై రెండు లక్షలకుపై ఉన్న మాదిగలకు రావాల్సిన 11 శాతానికి 9 శాతం నిర్ణయంచి మాదిగలను తక్కువ జనాభా చూపెడుతూ మాదిగలకు రావాల్సిన వాటాను మాల కులాన్నికి దోచిపెట్టడం ప్రత్యక్షంగా కనబడుతుందని అన్నారు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ చట్టం అమలు అయ్యేవరకు గ్రూపు1,గ్రూపు 2,గ్రూపు గ్రూప్ 3లతో పాటు ఇతర అన్ని ఉద్యోగ పరీక్ష ఫలితాలను నిలిపివేయాలని అన్నారు లేని పక్షంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామని ప్రభుత్వానికి హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ దేవరకొండ నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి పల్లె అనిల్ మాదిగ, మండల అధ్యక్షుడు రోహిత్, సంతోష్, చక్రి, శివకుమార్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచుల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి

**డిండి / అక్షిత ప్రతినిధి :**

మాజీ సర్పంచుల పెండింగ్ బిల్లులను ప్రభుత్వం తక్షణమే చెల్లించాలని మాజీ సర్పంచ్ లు పొనుగోటి రవీందర్ రావు,తండు కవిత చంద్రయ్య అన్నారు.పెండింగ్ బిల్లులను చెల్లించాలని శాంతియుత నిరసనకు ఛలో అసెంబ్లీకు పిలుపు నిచ్చిన నేపథ్యంలో వెళ్లకుండా డిండి మండల పోలీసులు ముందస్తుగా మాజీ సర్పంచ్ లను అరెస్టు చేయడం జరిగింది.ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ లు మాట్లాడుతూ మాజీ సర్పంచుల బిల్లులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని అన్నారు లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు గ్రామాల అభివృద్ధి కోసమే అప్పులు చేసి గ్రామాన్ని అభివృద్ధి చేశామని పెండింగ్ బిల్లుల కోసం శాంతి యుతంగా చలో అసెంబ్లీ కార్యక్రమానికి చేపడితే ముందస్తు అరెస్టు చేయడం ఎంత వరకు సమన్వయం అని అన్నారు ఎన్నిసార్లు అరెస్టులు చేసిన ఉద్యమాన్ని ఆపలేరని అన్నారు.




# డా. కేర్ హెూమియోపతి' ఉచిత మెడికల్ క్యాంప్

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ఖమ్మం చర్చ్ కాంపౌండ్ సెంటర్ గాంధి పార్క్ గ్రంధాలయ ఆవరణలో బుధవారం నాడు డా కేర్ హెూమియోపతి ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపును నిర్వహించారు.ఈ క్యాంపులో సుమారు వంద మందికి పైగా పార్క్ గ్రంధాలయం విజిటర్స్ కి చుట్టుపక్కల వ్యాపారస్తులకు ఫ్రీగా బిపి షుగర్ మొదలగు పరీక్షలు చేసి ఉచితంగా హెూమియోపతి మందులు పంపిణీ చేశారు. అనంతరం డాక్టర్ షేక్ అష్రఫ్ఉద్దీన్ మాట్లాడుతూ డా కేర్ సంస్థ సిఎండి డా ఏఎం రెడ్డి సహకారంతో పట్టణ వ్యాప్తంగా ఉచితంగా క్యాంప్ లు నిర్వహిస్తూ వైద్యం అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు. మా హెూమియోపతి మందుల ద్వారా ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ లేకుండా అన్ని రకాల దీర్ఘకాలిక వ్యాధులకు చక్కటి పరిస్కారం లభిస్తుందన్నారు. ఈ క్యాంప్ ఏర్పాటు లో సహకరించిన గ్రంధాలయ సిబ్బందికి డా కేర్ తరుపున ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.వారితో పాటు క్యాంపు లో ఖమ్మం బ్రాంచ్ పిఆర్ఓ సిహెచ్ వెంకటేశ్వర్లు ఫార్మాసిస్ట్ ఆశ కుమారి సుజాత పాల్గొన్నారు.




# ఉపాధి హామీ పని ప్రదేశంలో మౌలిక వసతులు కల్పించాలి

## బెల్లంకొండ సత్యనారాయణ సిపిఎం మండల కార్యదర్శి

**నడిగూడెం, అక్షిత న్యూస్:**

ప్రజా సమస్యలపై సిపిఎం పోరుబాట కార్యక్రమం లో భాగంగా నడిగూడెం మండలం కేశపురం గ్రామంలో ఉపాధి హామీ కూలీల సర్వేలో సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ పాల్గొని మాట్లాడుతూ పని ప్రదేశంలో మౌలిక వసతులు కల్పించాలని అన్నారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ తీవ్రమైన ఎండలు ఉన్నందున మంచినీటి సౌకర్యం టెంటు ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు ఎస్కే మస్తాన్, శాఖ కార్యదర్శి పప్పుల విజయ్ కుమార్, మొక్క జీడయ్య, పి ప్రశాంత్, శ్రీను, వీరయ్య, నాగయ్య, గాంధీ, యశోద, నాగలక్ష్మి, కోటమ్మ, స్వరాజ్యం,పూలమ్మ, ఎంకమ్మ తదితరులు...



# కార్పొరేటర్ ని కలిసిన హరిక టవర్స్ అపార్ట్మెంట్స్ అసోసియేషన్ సభ్యులు..

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

మియాపూర్ డివిజన్ పరిధిలోని ఎఫ్ సి ఐ కాలనీలోని హరిక టవర్స్ అపార్ట్మెంట్స్ అసోసియేషన్ సభ్యులు పలు సమస్యలు, చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగినది దీనిపై కార్పొరేటర్ శ్రీకాంత్ సానుకూలంగా స్పందించారు, సందర్భంగా కార్పొరేటర్ శ్రీకాంత్ మాట్లాడుతూ మియాపూర్ డివిజన్ పరిధిలోని ఎఫ్ సి ఐ కాలనీలోని హరిక టవర్స్ అపార్ట్మెంట్స్ అసోసియేషన్ సభ్యులు పలు సమస్యలు ,చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై బుధ వారం రోజు తమను కలవడం జరిగినది అని, అపార్ట్మెంట్స్ లో తలెత్తినటువంటి సమస్యలను స్వయంగా వెళ్లి పరిశీలించి అధికారుల దృష్టికి తీసుకువెళ్లి, పి ఏ సి ఛైర్మెన్ ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ సహకారంతో అపార్ట్మెంట్స్ లో నెలకొన్న సమస్యలను విడతల వారిగా త్వరలోనే పరిష్కరిస్తామని, డ్రైనేజీ, మంజీర మంచినీటి వసతులను మెరుగుపరుస్తామని,మియాపూర్ డివిజన్లో ప్రతి కాలనీలో చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కలిపిస్తామని కార్పొరేటర్ శ్రీకాంత్ తెలిపారు. ముఖ్యంగా



మియాపూర్ డివిజన్ ప్రజలకు అన్నివేళల్లో అందుబాటులో ఉండడం జరుగుతుందని, డివిజన్ ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని, మెరుగైన ప్రజా జీవనానికి అన్నిరకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషిచేస్తానని కార్పొరేటర్ శ్రీకాంత్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మియాపూర్ డివిజన్ మహిళా అధ్యక్షురాలు సుప్రజ,హరిక టవర్స్ అపార్ట్మెంట్స్ అసోసియేషన్ సభ్యులు మూర్తి , పార్ధ, శివ, నరేంద్ర, నవీన్, సాయికిరణ్, సీతారామశాస్త్రి, చంద్రశేఖర్, నరసింహ మూర్తి, రమేష్, శ్రీకాంత్, అపార్ట్మెంట్స్ వాసులు,తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి




**దుబ్బాక అక్షిత ప్రతినిధి:**

దౌల్తాబాద్, ప్రశాంతంగా పరీక్షలు రాసి ఉత్తమ ఫలితాలు సాధించాలని దుబ్బాక నియోజకవర్గ సమన్వయకర్త రణం శ్రీనివాస్ గౌడ్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని ముబారస్పూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు పరీక్షా ప్యాడు లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలని ఇష్టపడి చదివి మంచి మార్కులు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు యాదవ రెడ్డి, యాదగిరి, మాజీ ఎంపీటీసీలు తిరుపతి, దేవేందర్, నాయకులు లక్ష్మణ్, వైకుంఠం, రవి, రాజు తదితరులు పాల్గొన్నారు.

# మాష్టిన్ కులస్తుల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు

**కోదాడ అక్షిత ప్రతినిధి**

రాష్ట్ర అధ్యక్షులు నాగేల్లి నరసయ్య పిలుపుమేరకుజిల్లా కేంద్రంలోని అన్ని మండలాలలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా కార్యక్రమం నిర్వహించాలని పిలుపుమేరకు ఈరోజు రాష్ట్ర అధ్యక్షులు రాష్ట్ర కార్యదర్శి ఇటికాల మధు , సూర్యాపేట జిల్లా అధ్యక్షులు దర్శనం రాములు ఈరోజు కోదాడ పట్టణంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసినారు అనంతరం కుల ధ్రువీకరణ పత్రం మాస్టన్ సర్టిఫికెట్ను తాసిల్దార్ కార్యాలయం నుండి ఇవ్వాలని వారు ప్రధానమైన డిమాండ్ చేశారు. అదేవిధంగా ఎస్సీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ నుండి ట్రాక్టర్ మంజూరు చేయాలి చేతి వృత్తి పనులు చేసుకునే వారికి ప్రభుత్వ అనుసంధానమైన బ్యాంకు నుండి సబ్సిడీ ద్వారా ఐదు లక్షల రూపాయలు రుణం మంజూరు చేయాలి ఐదు ఎకరాల భూమి ప్రభుత్వం చొరవ తీసుకొని కులానికి మూడు ఎకరాల భూమిని ఇప్పించాలని అదేవిధంగా ఎస్టీలకు ఏ విధమైన పట్టాలు మంజూరు చేస్తుందో ప్రభుత్వం మాకు కూడా అదే విధంగా పట్టాలు మంజూరు చేయాలి అని అని కొందరు చీపురు పని చేసుకునే వారి కి బ్యాడ్జీలు ఇప్పించాలి ఇన్సూరెన్స్ ద్వారా 10 లక్షల రూపాయలు ప్రభుత్వం ఇప్పించాలి స్వాతంత్రం వచ్చిన దగ్గర నుండి ఎద్దు వ్యవసాయం లేని కుటుంబాలు మాస్టిన్ మాస్తి కుటుంబాలను ఆదుకోవాలి ఎస్సీ వర్గీకరణ భాగంగా మా కులానికి 2% రిజర్వేషన్ కేటాయించాలి అని ఆనాటి నుండి ఈనాటి వరకు చట్టసభలో అడుగుపెట్టని కుటుంబం ఉంది అంటే అది మా మాస్టీన్ మాస్తి కుటుంబాలు మాత్రమే అందుకని రాబోయే పంచాయితీ ఎన్నికల్లో మాకు రిజర్వేషన్ కోటాలలో జడ్పిటిసి ఎంపీటీసీ కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం అన్నారు రాబోయే ఎన్నికల్లో 4 ఎమ్మెల్యే సీట్లు ఒక ఎంపీ సీటు కేటాయించాలని డిమాండ్ చేస్తున్నాం అని తెలిపారు గత పాలకులు ఎన్నో మాటలు చెప్పి మా ఓట్లు దండుకున్నారు అని ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తిస్తుందని ఆనంద వ్యక్తం చేశారు మా కులంలో ఎంతోమంది కళాకారులుగా స్వాతంత్రం వచ్చిన దగ్గర నుండి ప్రయాణం చేస్తూనే ఉన్నాం కళాకారులుగా మమ్మల్ని గుర్తించలేకపోయారు గత పాలకులు మీరన్న గుర్తిస్తారని ఆశిస్తున్నాం అన్నారు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం అని రాష్ట్ర ప్రభుత్వం మా కులాలకు న్యాయం చేయాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో నాగిల్ల వెంకటేశ్వరరావు కోదాడ టౌన్ అధ్యక్షులు, నాగిల్ల గోపి రాష్ట్ర కార్యవర్గం, దర్శనం దావీదు కోదాడ టౌన్ ఉపాధ్యక్షులు, ఇటికాల నాగరాజు, నాగేళ్ల దానిలు, కోశాధికారి, నాగేళ్ల సతీష్, నాగేళ్ల లాజర్, ఇటికాల సువర్ణరాజ్, నాగేళ్ల చిరంజీవి, ఇటికాల యేసు తదితరులు పాల్గొన్నారు.



# దీక్షలో పాల్గొన్న ఎమ్మార్పీఎస్ రాయపోల్ మండల నాయకులు.

**దుబ్బాక అక్షిత ప్రతినిధి:**

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎస్సీ వర్గీకరణకు తెలంగాణ అసెంబ్లీలో చట్టబద్ధత కల్పించే%శీ%తవరకు గ్రూపు 1,గ్రూపు 2,గ్రూపు 3 హాస్టల్ వెల్ఫేర్ అన్ని రకాల పోటీ పరీక్షల ఫలితాలను వాయిదా వేయాలని డిమాండ్ చేస్తూ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు పేర్క పరశురాములు ఆధ్వర్యంలో సిద్దిపేటలోని దుద్దెడ కలెక్టర్ కార్యాలయం ముందు ఏర్పాటుచేసిన నిరవధిక సమ్మెలో రాయపోలు మండల ఎమ్మార్పీఎస్ నాయకులు రాష్ట్ర ప్రధాన




కార్యదర్శి పుర్ర నర్సింలు, తాజా మాజీ సర్పంచ్ రమొల్ల స్వామి, జర్నలిస్ట్ శ్రీనివాస్ లు బుధవారం నిరవధిక దీక్షలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలు పేద ప్రజలకు భారమేనా...?



-

## కొత్త ప్రభుత్వం. కొత్త పథకాలు తృప్తి లేని జీవితలు.

- ఏది ఎప్పుడో ఇప్పుడు ఏదో తెలియని సందిగ్ధత
- ఆన్లైన్ అప్లైతో మీసేవ ఖర్చులు పేదోడికి భారం
- కష్టజీవులను కదిలిస్తే కన్నీటి దారాలే.....!
- పథకాలపై నమ్మకాలు కోల్పోతున్న ప్రజలు

**అక్షిత ప్రతినిధి:నిజామాబాద్,**

ప్రభుత్వాలు మారిన పథకాలు ఎన్ని వచ్చినా పేద ప్రజల జీవితాలు మారలే? కొత్త ప్రభుత్వం కొత్త పథకాలు తృప్తి లేని జీవితం. ఏది ఎప్పుడు ఇప్పుడు ఏదో తెలియని సందిగ్ధత లో ప్రజలు కొత్త ప్రభుత్వం పాలన నేటికీ 14 నెలలు పూర్తి చేసుకుంది ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ముందుకు సాగుతున్న తరుణంలో




ఎన్నికల్లో ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం కోసం ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుంది అయినప్పటికీ ఆ పథకాలు అందాలంటే పేద ప్రజలకు భారమే ఏ పథకమైన ఆన్లైన్లో అప్లై చేసుకోవడమే ప్రభుత్వం చెప్పిన మాట ఆన్లైన్లో అప్లై చేయడానికి పేద ప్రజలు మీసేవకు వెళ్లాలి పొట్టకూటి కోసం కూలి పని చేసే పేద ప్రజలు ఒకరోజు పని వదిలి వెళ్లాలంటే ఆరోజు పస్తులు ఉండాల్సిందే ఒకవేళ వెళ్లిన అక్కడ పని జరగకపోతే రెండవ రోజు కూడా వెళ్లే పరిస్థితి వస్తుంది అని పేద ప్రజల ఆలోచన ఒకరోజు కూలి వదిలిపెట్టి వెళ్లి మళ్లీ రెండో రోజు వెళ్లడం మావల్ల కాదు ప్రభుత్వ పథకాలు రాకపోయినా పర్వాలేదు మాకు నిత్యం పని ఉంటే చాలు హాయిగా బతికేస్తాం అని పేద ప్రజల నిరాశతో పలికిన మాటలు కష్ట జీవులను కదిలిస్తే కన్నీటి గాదలే ప్రభుత్వ పథకాలు మాకు వస్తాయనే నమ్మకం లేదు !

## పథకాలపై నమ్మకం కోల్పోతున్న ప్రజలు

ఎన్నికల్లో చెప్పిన పథకాలు ఇచ్చిన మాటలు నెరవేరుతాయనేఆశ ప్రజలలో సన్నగిల్లుతుంది ప్రభుత్వం వచ్చి 14 నెలలు అవుతున్న పేద ప్రజలకు పథకాలు మాత్రం అందలేదని విమర్శలు ప్రజల నుండి అయితే వినిపిస్తున్నాయి పథకాల సంగతి ఆలాఉంటే ఆర్మూర్ ప్రాంతంలో అభివృద్ధికూడఅలాగే ఉంటే ఎలా?ప్రభుత్వ పథకాలు అందించడంలో సరైన నాయకులు లేకపోవడం స్పష్టంగా కనిపిస్తుంది ఆర్మూర్ నియోజకవర్గం ఎమ్మెల్యేగా బిజెపి పార్టీ కి చెందిన వ్యక్తి కాగా ప్రభుత్వమేమో కాంగ్రెస్ పార్టీ పాలన చేస్తుంది కాంగ్రెస్ పార్టీకి సంబంధించి అధికారికంగా ఎవరిని నియమించకపోవడం విమర్శలకు తావిస్తోంది అధికారులేవరైనా.ప్రోటోకాల్ ప్రకారం స్థానిక ఎమ్మెల్యే కె అవకాశం కల్పిస్తారుపాలనపరంగా ఆర్మూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నుండి ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓటమిచెందినవ్యక్తి నీ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జిగానియమించుకుంది.అయితే ఎమ్మెల్యేకు ఉన్న అధికారాలు ప్రోటోకాల్ మర్యాదలు ఇంచార్జ్ కి ఉంటాయా అని ప్రజలు వారి మనసులోని భావాలను వ్యక్తం చేస్తున్నారు.ఆర్మూర్ లో ఆర్మూర్ నియోజకవర్గం ఇప్పుడు ఒక ప్రశ్నార్ధకంగా మారింది అభివృద్ధి జరుగుతుందా? ఆగుతుందా.?ఆర్మూర్ ప్రజలే ప్రశ్నించుకుంటున్నారు.గతంలో పది సంవత్సరాలు టిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే చేసిన అభివృద్ధి ప్రజలచిరకాల జ్ఞాపకాలను మిగిలిస్తుంద! అని అయోమయంలో ఆర్మూర్ నియోజకవర్గ ప్రజలు...

# శ్రీకంచి కామాక్షి దేవాలయ పుష్కర బ్రహ్మోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న కృష్ణమూర్తి చారి..

**పటాన్ చెరు అక్షిత ప్రతినిధి..**

శ్రీ కంచి కామాక్షి అమ్మవారి దేవాలయము, శ్రీ శ్రీ విరాట్ విశ్వకర్మ దేవాలయం, బీహెచ్ఈఎల్ రామచంద్రపురం లో నిర్వహించిన శ్రీ కంచి కామాక్షి అమ్మవారి ఆలయ పుష్కర బ్రహ్మోత్సవములు లో సహస్ర కలశ మహా కుంభాభిషేకములు పాల్గొన్న కే కృష్ణమూర్తి చారి ఫౌండేషన్ తరపున కే కృష్ణమూర్తి చారి అన్న ప్రసాద వితరణ కొరకు 5,116 రూపాయలు విరాళం ఇవ్వడం జరిగింది, ఈ సందర్భంగా కృష్ణమూర్తి చారి మాట్లాడుతూ ఆలయ బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించిన ఆలయ కమిటీ సభ్యులనమకు అభినందనలు తెలిపారు మరియు బ్రహ్మోత్సవాల్లో పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందిన భక్తులందరికీ ఆయన ధన్యవాదాలు తెలిపారు.



# స్వేరోస్ మండల అధ్యక్షుడుగా నాగార్జున్.



**నడిగూడెం, అక్షిత న్యూస్ :**

మండల స్వేరోస్ నూతన అధ్యక్షుడిగా నడిగూడెం గ్రామానికి చెందిన గంటేపంగు నాగార్జున ను ఎన్నిక చేసినట్లు స్వేరోస్ జిల్లా ప్రధాన కార్యదర్శి చెడపంగు నాగార్జున తెలిపారు. బుధవారం నడిగూడెంలో జరిగిన స్వేరోస్ కార్యకర్తల సమావేశంలో ఎన్నిక చేసి నియామక పత్రం అందించారు.ఈ నెల 15వ తేదీ నుండి ఏప్రిల్ 14 వరకు జరిగే భీమ్ దీక్ష విజ యవంతానికి నూతన కమిటీ కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో స్వేరోస్ నాయకులు పందిటి క్రాంతికుమార్, ఉస్మానియా విద్యార్థి నాయకుడు గంటెపంగు నాగరాజు, దున్నా ప్రమోద్,పాత కోట్ల ఆకాష్,అశోక్ పాల్గొన్నారు.

# నాయకత్వానికి నగిషీలు

**విద్యార్థుల చైతన్యానికే స్వయం పరిపాలన**

**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

విద్యార్థులను చైతన్యవంతులను చేసేందుకే స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆపాఠశాల డైరెక్టర్ బొడిగె రవీందర్, ప్రిన్సిపాల్ బొడిగె విజయ్ కుమార్ పేర్కొన్నారు. చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామంలోని సౌమ్య విద్యామందిర్ పాఠశాలలో స్వయం పరిపాలనా దినోత్సవాన్ని విద్యార్థులు బుధవారం ఉత్సాహంగా జరుపుకున్నారు. విద్యార్థులు ఒకరోజు అధికారులు, రాజకీయ నాయకులు, ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్, ఉపాధ్యాయులుగా తమ పాత్రను చక్కగా పోషించి మెప్పించారు. ప్రిన్సిపాల్ గా కొండ విన్ని, వైస్ ప్రిన్సిపాల్ గా బోగ ఆనంది, జిల్లా పాలనాధికారిగా మెట్టు వర్షిత, విద్యాశాఖ మంత్రిగా రుద్రారపు శివసాయి, జడ్పీ చైర్మన్ గా కొండ విశ్వసాయి, జిల్లా విద్యాధికారిగా ఆకుల శ్రీనాథ్, జిల్లా ఉప విద్యాధికారిగా ఆవుల మత్స్యగిరి, మండల విద్యాధికారిగా మెట్టు యశ్వంత్ తమ విధులను నిర్వర్తించి పాఠశాల, తరగతుల నిర్వహణను పర్యవేక్షించారు. తమకు చదువు చెప్పిన టీచర్ల ముందే ఉపాధ్యాయ అవతారం ఎత్తారు. ఉపాధ్యాయులు వారిలోని ప్రతిభ నైపుణ్యాలను, వెలికి తీశారు. రాజకీయ నేతల పాత్రలో ఉన్న విద్యార్థులు ప్రత్యేక వాహనాలలో పాఠశాలకు చేరుకున్నారు. విద్యారంగ సమస్యలపై విద్యార్థులు ఆ శాఖ మంత్రిని అడ్డుకొని నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా అపాఠశాల డైరెక్టర్ బొడిగె రవీందర్, ప్రిన్సిపల్ బొడిగె విజయ్ కుమార్ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు పిల్లల్లో మనోవికాసానికి, నాయకత్వ లక్షణాలు పెంపొందడానికి ఉపయోగపడతాయని అన్నారు. అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఆ పాఠశాల ఉపాధ్యాయ బృందం పెద్దబాలశిక్ష పుస్తకాలు, నిఘంటువులను బహుమతులుగా అందజేశారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు బొడిగె రాణి, రుద్రారపు లావణ్య, ఈరమల్ల లూసిక, మునుకుంట్ల వేణు, మునుకుంట్ల స్వాతి, బెల్లంకొండ రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



# టీబి రోగులు పోషకాహారం, ఔషధాలు తప్పనిసరిగా తీసుకోవాలి

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్




**సూర్యాపేట,అక్షిత ప్రతినిధి :**

పోషకాహారం లోపం వల్ల టి బి వస్తుంది కాబట్టి పోషకాలతో కూడిన ఆహారం, మందులు తప్పనిసరిగాఉపయోగించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరం లో డి యమ్ హెచ్ ఓ కోటాచలం తో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ టి బి రోగులకి ఫుడ్ బాస్కెట్ పంపిణి చేశారు . ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ టీబి రోగుల కొరకు ప్రధాన మంత్రి టి బి ముక్త భారత్ అభియాన్ (పి యమ్ టి బి యమ్ బి ఎ )పథకం కేంద్ర ప్రభుత్వం ప్రారంభించటం జరిగిందని టీబితో ఇబ్బంది పడే వారు తప్పనిసరిగా 6 నెలల పాటు టాబ్లెట్స్ వాడాలని మధ్యలో టాబ్లెట్స్ వాడకపోతే జబ్బు తగ్గదని సూచించారు.నిక్షయ్ శివిర్ ద్వారా టి బి రోగులకి అవగాహన, స్క్రీనింగ్ చేయుటకుగాను డిసెంబర్ 17 నుండి మార్చి 17 వరకు 100 రోజుల కార్యక్రమం లో భాగంగా జిల్లాలో 155 క్యాంప్ లు నిర్వహించామని,ఇంకా 20 క్యాంప్ లు మార్చి 17 లోపు పూర్తి చేస్తామని తెలిపారు.టి బి రోగులకి సహాయం చేసేందుకు ఫార్మా కంపెనీ లు, ఇండస్ట్రీస్ వారు, స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి వారికి సహాయం చేసేందుకు నిక్షయ్ మిత్ర గా ఉండాలని తెలిపారు.జిల్లాలో 913 మందికి ప్రస్తుతం చికిత్స జరుగుతుందని అందరికి మార్చి నెలకి ఒక కేజీ కందిపప్పు, అర కేజీ ఆయిల్, కేజీ పల్లీలు, 3 కేజీల బియ్యం, 30 గుడ్లు తో కూడిన ఫుడ్ బాస్కెట్ ని జిల్లా కలెక్టర్ నిక్షయ్ మిత్ర గా సొంతంగా టి బి రోగులకి పంపిణి చేశారు. ప్రతి ఒక్కరు ఆహారం మంచిగాతీసుకోవాలని,అందరికి టిబి తగ్గి ఆరోగ్యంగా ఉండాలని ఆనందంగా, సంతోషంగా కుటుంబ సభ్యులతో జీవితం గడపాలని ఏదైనా కార్యక్రమం లో మీ గ్రామాలకి వస్తే మిమ్మల్ని కలుస్తానని తెలిపారు.ఈ కార్యక్రమం లో డిప్యూటీ డి యమ్ హెచ్ ఓ మనోరమ, ప్రోగ్రాం అధికారిణి నాజీయా, పల్మానాలజిస్ట్ వెంకట పాపిరెడ్డి, డాక్టర్ రమ్య, డాక్టర్ హరి ప్రసాద్, ఆశా వర్కర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో జాతీయ భద్రత అవగాహన కార్యక్రమం

### -సోషల్ మీడియా వాడుతున్న వారు జాగ్రత్తగా ఉండాలి : సారిక ఉపేందర్




**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ఖమ్మం నగరంలోని విట్స్ కంప్యూటర్ ఎడ్యుకేషన్ వేదికగా 54 వ భద్రతా దినోత్సవ వారోత్సవాలలో భాగంగా నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో తెలంగాణ గ్రాడ్యుయేట్స్ యూత్ అసోసియేషన్ వారు యువతి యువకులకు పెయింటింగ్ వ్యాసరచన వక్తృత్వ పోటీ కార్యక్రమాలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కంప్యూటర్ అధ్యాపకులు సారిక ఉపేందర్ పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా ఉపేందర్ మాట్లాడుతూ నేటి సమాజంలో మనం ఎంత భద్రంగా ఉంటున్నాము అనేది చాలా అవసరమని సోషల్ మీడియా వేదికగా పోస్ట్ చేస్తున్న కొన్ని ఫోటోలు వీడియో మార్ఫింగ్ చేసి వేధింపులకు గురిచేయడం చూస్తున్నామని బెట్టింగ్ యాప్, లోన్ యాప్ లకు ఎంతో మంది బలి అయ్యార న్నారు .జాతీయ భద్రతా దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా అన్నిరకాల భద్రతలు పాటించాలన్నారు.ట్రాఫిక్ నియమాలు పాటించాలన్నారు.ఆహార నియమాలు పాటిస్తూ ఆరోగ్య భద్రత అవసరం అని అన్నారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు అందించారు.ఈ సందర్భంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రాడ్యుయేట్స్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు కోడిరెక్క ఉమా శంకర్ అవులూరి సౌమ్య ఎల్ సతీష్ కల్లెపు అఖిల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మాదిగలతో పెట్టుకుంటే ఎంతటి వారి కైన పతనం తప్పదు

## యాతాకుల రాజన్న మాదిగ

**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:**

స సూర్యపేట జిల్లా కేంద్రంలో ఎమ్మార్పీఎస్ అధినేత పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చట్టం అయ్యేంతవరకు ఉద్యోగ నియమ కాలనీ నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ మార్చి 9 నుండి నిరావధిక దీక్షలు చేపట్టారు. 4 వరోజు కొనసాగుతున్న సందర్భంగా ఈ దీక్షలో ముఖ్యఅతిథిగా మహాజన సోషలిస్టు పార్టీ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు యాతాకుల రాజన్న మాదిగఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు చింత వినయ్ బాబు మాదిగ హాజరై మాట్లాడుతూ %ాజ% రిజర్వేషన్ల వర్గీకరణ సాధనకై మహాజననేత ఆరోగ్యశ్రీ పథక స్ఫూర్తిదాత పద్మశ్రీ అవార్డ్ గ్రహీత మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధన కోసం అలుపెరుగని పోరాటం చేసి గౌరవ సుప్రీంకోర్టు ద్వారా వర్గీకరణ ఉద్యమం న్యాయమైందని సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వడం జరిగింది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ సమావేశంలో వెంటనే స్పందించి మాట్లాడుతూ దేశంలోనే మొదటగా తెలంగాణ రాష్ట్రంలో వర్గీకరణను అమలు చేస్తామని అవసరమైతే ఆర్డినెన్స్ తీసుకొచ్చి మాదిగ మాదిగ ఉప కులాలకు న్యాయం చేస్తామని నమ్మ పలికి నేడు అన్ని ఉద్యోగాలు నియామకాలు చేపట్టే కుట్రను చేస్తున్న రేవంత్ రెడ్డి సర్కార్ తగిన మూల్యం చెల్లించక తప్పదని మాదిగలతో పెట్టుకుంటే ఎంతటి వారికైనా పతనంతప్పదనిహెచ్చరించారు. 4వ రోజు దీక్ష శిబిరాన్ని మాజీ జెడ్పిటిసి జీడి బిక్షం మాదిగ ప్రారంభించారు. సంఘీభావంగా లంబాడి హక్కుల పోరాట సమితి నాయకులు బాలు నాయక్ మరియు నవిలే ఉపేందర్ మద్దతు తెలిపి దీక్షలో పాల్గొన్నారు) మరియు ఎం ఆర్ పి ఎస్,ఎం ఎస్ పీ నాయకులు చింతలపాటి చిన్న శ్రీరాములు మాదిగ, బోడ శ్రీరాములు మాదిగ, ఎర్ర వీరస్వామి మాదిగ, బత్తుల వెంకన్న మాదిగ,గంట బిక్షపతి మాదిగ, సిరపంగి లింగస్వామి మాదిగ,దైద శ్రీను మాదిగ,ములుగురి రాజు మాదిగ, చింత మధు మాదిగ, పడిదల సోమన్న మాదిగ, పంతం లింగన్నమాదిగ, నెమ్మది కృష్ణ మాదిగ, ఇరువు దానయ్య మాదిగ వెంకటేష్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.



# నోటరీ కార్యాలయంనుప్రారంభించిన

## -కాంటెస్టెడ్ ఎమ్మెల్యే ఒంగోరు శ్రీనివాస్ యాదవ్

శేరిలింగంపల్లి, అక్షిత ప్రతినిధి:మియాపూర్ ఆల్విన్ చౌరస్తా పాత కోర్టు ఆవరణలో అడ్వకేట్ బండారి రమేష్ యాదవ్ నూతన నోటరీ కార్యాలయాన్ని ప్రారంభించిన శేరిలింగంపల్లి కాంటెస్ట్ ఎమ్మెల్యే ఒంగోరు శ్రీనివాస్ యాదవ్. ఈ సందర్భంగా ఒంగోరు శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ.. నూతనంగా ఏర్పాటు చేసిన నోటరీ కార్యాలయాన్ని ప్రారంభించి నందుకు అడ్వకేట్ రమేష్ యాదవ్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. అడ్వకేట్ రమేష్ యాదవ్ దినదిన అభివృద్ధి చెందాలని కోరుకున్నారు. ఈ ప్రారంభ కార్యక్రమంలో ఒంగూరు శ్రీనివాస్ తో పాటు, ఆర్ కే సాయన్న, బి.కృష్ణ, నర్సింగ్ రావు ముదిరాజ్, అహ్మద్, అవినాష్, రిజ్వాన్. పెరయ్య, ఖాన్, భేరి రాంచందర్ యాదవ్, తిరుపతి, బొడ్డు దీప, ప్రసన్న, నర్సింహ చారి, నోటరీ కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సేవకై స్ట్రెంత్ ఫౌండేషన్ నిర్మాణం

**స్ట్రెంత్ ఫౌండేషన్ ఫౌండర్ చైర్మన్ యర్ర నరేష్**




**రామన్నపేట అక్షిత ప్రతినిధి**

ప్రజా సేవకై స్ట్రెంత్ ఫౌండేషన్ ను నిర్మితమైందని ఫౌండేషన్ వ్యవస్థాపకుడు యర్ర నరేష్ అన్నారు. బుధవారం హైదరాబాద్ లో యూసుఫ్ గూడా ఫస్ట్ బెటాలియన్ రిజర్వ్ ఇన్స్పెక్టర్ నోముల నర్సయ్య కార్యాలయం లో స్ట్రెంత్ ఫౌండేషన్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్ట్రెంత్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు యర్ర నరేష్ మాట్లాడుతూ నిస్సహాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు సేవ చేయాలన్న తపనతో స్ట్రెంత్ ఫౌండేషన్ ని స్థాపించడం జరిగిందన్నారు. సేవ చేయడానికి తమ సంస్థ ఎల్లప్పుడూ ముందు వరుసలో ఉంటుందన్నారు. శోభనాద్రిపురం చుట్టు పక్కల ప్రాంతంలోని విద్యార్థులకు, నిరుపేదలకు అన్ని విధాలుగా అండగా నిలవడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. విద్యార్థులు కష్టపడే తత్వాన్ని అలవర్చుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్ట్రెంత్ ఫౌండేషన్ జాయింట్ సెక్రెటరీ జంగిలి నాగరాజు ఫౌండేషన్ సభ్యుల పాల్గొన్నారు.

# నాగార్జున ఉన్నత పాఠశాలలో భద్రత అగ్నిమాపక సిబ్బంది అవగాహన కార్యక్రమం

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

రాయదుర్గం నాగార్జున ఉన్నత పాఠశాల పిల్లలకు అగ్నిమాపక సిబ్బంది వారిణ అగ్ని ప్రమాదాల గురించి అవగాహన కార్యక్రమం చేపట్టారు ఇందులో విద్యార్థులను కలిసి మాట్లాడి. ప్రమాద హెచ్చరికలు, వాటిపై అవగాహన చేపట్టి వారికి ప్రతిది చక్కగా ఉదాహరణలతో వివరించారు. సిలిండర్స్ తెచ్చి మంట ఏర్పాటు చేసి దానిని ఎలా ఆర్పాలి. ఇలాంటి ప్రమాదాలు ఇంట్లో జరిగినప్పుడు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి అని చక్కగా వివరించారు. అన్ని ప్రమాదాలు జరిగినప్పుడు కంగారు పడకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి అని చెప్పారు. పిల్లలు అడిగిన ప్రతి ప్రశ్నకు ఎంతో ఓర్పుతో ఫైర్ మెన్ కే. సూర్య ప్రకాష్, టి. శ్రీనివాస్ యాడవ్ లు దగ్గరుండి మరి వివరించారు . ఇలాంటి అనకాశం కల్పించి నందుకు స్కూల్ యాజమాన్యం కృతజ్ఞతలు తెలిపారు.. అలాగే పాఠశాల కరస్పాండెంట్. కూడా ఇంతటి చక్కటి భరత్ కుమార్ కూడా తమ విద్యార్థులకు ఇలాటి అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు.

# చెరుకు రైతులకు తీపి కబురు

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

మధుకాన్ చెక్కర కర్మాగారం పరిధిలో ఉన్నటువంటి చెరుకు రైతులకు 2024-25 సీజన్ లో ఫ్యాక్టరీ కి చెరుకు సరఫరా చేసిన ప్రతి రైతుకు టన్నుకు 250 గ్రాములు చొప్పున ఉచితంగా పంచదార పంపిణ కార్యక్రమాన్ని ఫ్యాక్టరీ ఎండీ నామ కృష్ణయ్య చేతులమీదుగా ప్రారంభించారు.ఈ కార్యక్రములో ఎండీ మాట్లాడుతూ రైతులు అందరు అధిక విస్తరణములో చెరుకు సాగు చేయాలని కోరారు.ఈ కార్యక్రములో రైతులు నెల్లూరి భద్రయ్య సూరపనేని రామకృష్ణ మాకేనా వెంకటేశ్వరావు తలశిల గోపాలరావు చింతనిప్పు సైదులు తలూరి రవి ఇంటూరి అశోక్ జటంగి వెంకన్న బొనగిరిరి కిరణ్ దందా రంగయ్య పరిశ్రమ అధికారులు ఏవిపి కోటయ్య, జీఎం వెంకటేశ్వర్లు డిజిఎం కేను అప్పారావు ఇతరఅధికారులు పాల్గొన్నారు.

# నీర్నెంల గ్రామ సమస్యల్ని పరిష్కరించాలి

**గ్రామాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించాలి**

**సిపిఎం నీర్నెముల గ్రామ శాఖ**

**సిపిఎం ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిశీలన**



**రామన్నపేట అక్షిత ప్రతినిధి**

నీర్నెముల గ్రామంలో దీర్ఘకాలికంగా పేరుకుపోయిన ప్రజా సమస్యల్ని పరిష్కరించాలని సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యుడు, మాజీ సర్పంచ్ బోయిని ఆనంద్,మాజీ వైస్ ఎంపిపి నాగటి ఉపేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో స్థానిక సమస్యలపై గ్రామంలో నాయకులతో కలసి పరిశీలన చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ నీర్నెముల- కొత్తగూడెం మీదుగా లక్ష్మాపురం వరకు మధ్యలో ఉన్న ఆసిఫ్ నహర్ కాల్వ పై నిర్మించిన (ఆలాద్రి) బ్రిడ్జి నిర్మాణం చేపట్టి బిటి రోడ్డు నిర్మాణం చేయాలి.100 సంవత్సరాలకు పైబడి శిథిలావస్థకు చేరే దశలో ఉన్న ఆలాద్రి వంతెన వెడల్పు తక్కువగా ఉండడంమూలంగా చెరువు కింద ఉన్న పంట పొలాల రైతాంగం పొలాలు దున్నుకునేందుకు ట్రాక్టర్లు వీల్స్ వేసుకొని వెళ్లే పరిస్థితి లేదు. అలాగే వరి కోసే సమయంలో వరి కోత మిషన్లు వెళ్లడానికి అనువుగా లేనందున చుట్టూ మూడు, నాలుగు కిలోమీటర్లు తిరిగి రైతుల పొలాల్లోకి వరి కోత మిషన్లు వస్తున్నాయి. దీనివలన వరి కోత మిషన్ల యాజమానులు రైతుల వద్ద అధిక డబ్బులు వసూలు చేస్తున్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించాలి. నీర్నెముల నుండి కొత్తగూడెం మీదుగా లక్ష్మాపురం వరకు ప్రజల సౌకర్యార్థం బీ.టీ రోడ్డు నిర్మాణం చేయాలి.గ్రామంలో చదువుకున్న యువతీ యువకులు,నిరుద్యోగ యువత కోసం గ్రామంలో నిరుపయోగంగా ఉన్న పాత పాఠశాల భవనంలో ప్రభుత్వం నిధులు కేటాయించి గ్రంథాలయం నిర్మించాలి. గ్రామానికి వచ్చే రోడ్డు పక్కనే ప్రమాధాకరంగా ఉన్న కుమ్మరి కుంటకు ప్రమాదం జరగకుండా గోడను నిర్మించాలి. ముఖ్యమైన వేములకొండ పుణ్య క్షేత్రం కాబట్టి నిత్యం వందలాది వాహనాలు వెళుతుంటాయి. అదే విదంగా గ్రామం నుండి దుబ్బాక మార్గంలో అసీఫ్ నహర్ కాల్వపై ఉన్న వంతెన వెడల్పు లేకపోవడంతో రైతులు పది కి. మీ వెళ్లాల్సి వస్తుంది. కావున నూతన వంతెన నిర్మించాలి అన్నారు. గ్రామంలో పంచాయతీ పాలకవర్గం లేనందున పారిశుధ్యం, ప్రజా పాలన అటకేక్కిందన్నారు. వెంటనే నీర్నెంల గ్రామాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించి సమస్యలు పరిష్కరించాలని కోరారు ఈ కార్యక్రమంలో గ్రామ సిపిఎం శాఖ కార్యదర్శి నాగటి అంజయ్య, మాజీ కార్యదర్శి బండ జగన్మోహన్ రెడ్డి, నాయకులునెమనంది లింగయ్య, నాగటి మహేష్, బోయిని మల్లేష్, వల్లే వెంకట్ రెడ్డి, బెల్లం సత్తయ్య, దాసరి నరసింహ,బోయిని రామచంద్రం, ఏశబోయిన రామచంద్రం,ఆవుల మల్లేష్, సుర్వి ఎల్లయ్య, అమరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# 25 శాతం రిబేటు సదుపాయాన్ని వినియోగించుకోవాలి.

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్.**

**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి :**




ఎల్ ఆర్ ఎస్ ద్వారా ప్లాట్ల క్రమబద్ధీకరణ చేసుకునేందుకు స్వతహాగా ముందుకు వస్తున్నారని జిల్లా కలెక్టర్ తేజస్ తెలిపారు రాష్ట్ర ప్రభుత్వం ఎల్.ఆర్. ఎస్ ద్వారా ప్రజలకు వెసులుబాటు కల్పించిందని, ప్రజలు సద్వినియోగం చేసుకోని తమ ప్లాట్లను రెగ్యులరైజేషన్ చేసుకోవాలని కలెక్టర్ తేజస్ అన్నారు బుధవారం సూర్యాపేట మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన ఎల్లారీస్ అవగాహన సమావేశానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు ఫీజు చెల్లి ఫీజు చెల్లించిన దరఖాస్తుదారులకు రిబేటును మినహాయిస్తూ వెంటనే ల్యాండ్ రెగ్యులైజేషన్ కు సంబంధించిన ప్రొసోడింగ్ లు జారీ చేయడం జరుగుతుందని కలెక్టర్ వివరించారు. సూర్యాపేట మున్సిపాలిటీలో ఇప్పటి వరకు 961 మంది ఫీజు చెల్లింపులు పూర్తి చేశారని ఎల్లారీస్ క్రింద 4 కోట్ల 88 లక్షల రూపాయలు రుసుము వసూలు అయిందని, ఈరోజు 36 మంది ఫీజు చెల్లింపు చేశారని ఎల్ఆర్ఎస్ క్రింద19,66,000 రుసుము వసూలూ అయిందని కలెక్టర్ వివరించారు. మిగతా దరఖాస్తుదారులు కూడా నిర్ణీత గడువులోపు ఎల్ ఆర్ ఎస్ చెల్లించి తమ ప్లాట్ల క్రమబద్ధీకరణ చేసుకోవాలని, రిబేటు సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని హితువు పలికారు. దరఖాస్తుదారుల సౌకర్యార్థం అన్ని మున్సిపాలిటీలలో హెల్ప్ డస్కు ఏర్పాటు చేయడం జరిగిందని, దరఖాస్తుదారులు తమ సందేహలను హెల్ప్ డస్కులలో సంప్రదించవచ్చు అని తెలిపారు. బఫర్, ఎఫ్ టి ఎల్, చెరువులు, కుంటలు వంటి నిషేధిత జాబితాలో ప్రాంతాలను మినహాయిస్తే, ఇతర ప్రాంతాలలోని ప్లాట్లకు ఆన్లైన్ లో సులభంగా అనుమతి లభిస్తుందని అన్నారు. చెరువులు నీటి వనరులకు సమీపంలో కనీసం 200 మీటర్ల దూరంలో ఉన్న స్థలాలకు రెవెన్యూ, నీటిపారుదలశాఖఅనుమతులు తప్పనిసరి అని కలెక్టర్ వెల్లడించారు. ఎల్ ఆర్ ఎస్ అర్హత లేని స్థలాలపై చెల్లించిన ఫీజులు 90 శాతం రిఫండ్ అవుతుందని 10% ప్రాసెసింగ్ చార్జెస్ కింద తీసుకుంటారని అన్నారు. స్థలాల క్రమబద్ధీకరణకు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని ,అర్హత ఉన్న ప్రతి ఒక్కరు తమ స్థలాలను ఎల్. ఆర్.యస్ ఫీజులు చెల్లించినట్లయితే వెంటనే ప్రొసీడింగ్ జారీ చేస్తామని తెలిపారు. ఁ.ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు ,మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, సబ్ రిజిస్టార్ అంబేద్కర్ టిపిఓ సోమయ్య, టి పిఓ ఎస్ తదితరులు పాల్గొన్నారు